తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 13 జనవరి 2025 | పేజీలు-22

## వామ్మో ఆ ఊర్లో విషపు నీళ్లు !



# అంబరాన్నంటిన సిఎంఆర్ మోడల్ స్కూల్ సంబరాలు

- సిల్వర్ జూబ్లీ వేడుకలలో సందడి చేసిన విద్యార్థులు
- ఆకట్టుకున్న విద్యార్థుల ఆటపాటలు సాంస్కృతిక నృత్యాలు
- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి
- విద్యార్థులు తల్లిదండ్రులను ఆకట్టుకున్న మల్లారెడ్డి ప్రసంగం
- కార్పొరేట్ సంస్థలకు ధీటుగా కొనసాగుతున్న సిఎంఆర్ విద్యా సంస్థలు
- సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకోవడం సంతోషకరమైన విషయం
- కష్టపడి చదువుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- విద్యార్థులకు మాజీ మంత్రి మల్లారెడ్డి సూచనలు

**కుత్బుల్లాపూర్ జనవరి 12(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సిఎంఆర్ విద్యా సంస్థలు స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలు అంబరాన్నంటాయి. గాజులరామారం మెయిన్ రోడ్డు ఇంద్రానగర్ లో గల సిఎంఆర్ మోడల్ హై స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సీఎంఆర్ స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిల్వర్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని విద్య సంస్థలలో నిర్వహించిన ఆటల పోటీలు, సాంస్కృతిక నృత్య కార్యక్రమాలలో పాల్గొని విజేతలుగా నిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను వివిధ రంగాలలో కనబరిచిన సిఎంఆర్ విద్యార్థులను ప్రశంసించి ప్రోత్సహించారు. - మిగతా2లో






# సాధన చేయు నరుడా సాధ్యం కానిది ఏది లేదు.

- యువత మంచి మార్గంలో నడవాలి.
- ప్రభుత్వ ఉద్యోగమే ఉద్యోగం కాదు ప్రవేట్ రంగంలో పనిచేయడం ఉద్యోగమే.
- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.
- ధర్మాన్ని స్థాపించాలంటే ఒక అబద్ధం ఆడిన పర్వాలేదు.
- తల్లిదండ్రుల నడవడిక బాగుంటే పిల్లల నడవడిక బాగుంటుంది.
- సాధన వల్ల అన్ని సాధ్యమే.



# సాధన చేయు నరుడా సాధ్యం కానిది ఏది లేదు.

**ధారూర్ జనవరి 12(ప్రజా జ్యోతి)**

సాధన చేయు నరుడా సాధ్యం కానిది ఏది లేదు.యువత మంచి మార్గంలో నడవాలి ప్రభుత్వ ఉద్యోగమే కాదు ఉద్యోగం ప్రవేటు రంగంలో పనిచేయడం కూడా ఉద్యోగమే అని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ధర్మాన్ని స్థాపించాలంటే ఒక అబద్ధం ఆడిన పరవాలేదని తల్లిదండ్రుల నడవాడిక బాగుంటే పిల్లల నడవడికలు బాగుంటాయని సాధన చేయడం వల్ల అన్ని సాధ్యమే అని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైదుపల్లి హనుమంత్ రెడ్డి అన్నారు.ఆదివారం నాడు మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో 162 వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి మాల వేశారు.అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగామాట్లాడుతూ.....యువత స్వామి వివేకానందుడి బాటలో నడవాలి.భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన స్వామి వివేకానందుడి బాటలో యువత ముందుకు సాగాలని లేవండి మేల్కోండి..గమ్యం చేరేవరకూ ఆగకండి.ప్రపంచంలోని యువతకు స్వామి వివేకానంద ఇచ్చిన మహోన్నతమైన సందేశం ఇది.అనేక రకాల వైఫల్యాలు, వైకల్యాల నడుమ బందీ అయిన జీవితాన్ని సమున్నతమైన లక్ష్యం, ఆశయం దిశగా ముందుకు నడిపించేందుకు యువతకు ఆయన ఒకే ఒక ఆయుధాన్ని అందజేశాడు.అదే ధైర్యం.. సాహసం..నిస్వార్థంగా నిర్భయంగా జీవించడం.భయపడకుండా బతకడమే దైవత్వమని చెప్పారు.తమను తాము తెలుసుకోవడం ద్వారా మాత్రమే ఆ దైవత్వాన్ని ఆవిష్కరించడం సాధ్యమవుతుంది.గొర్రెల గుంపులో పెరిగితే సింహమైనా సరే తన సహజ లక్షణమైన ధీరత్వాన్ని కోల్పోతుంది.పిరికితనంతో బతుకుతుందని తమ నిజస్వరూపాన్ని మరిచిపోతే యువత కూడా అలాగే భీరువులా బతకాల్సి వస్తుంది అని అన్నారు. జననీ జన్మ భూమిశ్చ – స్వర్గాదపి గరీయసీ"లక్ష్మణా!లంకా నగరం స్వర్ణమయమై శోభించినా, నన్నాకర్షించుట లేదు.అది మన మాతృభూమి కాదు."జనని,జన్మభూమీ స్వర్గము కంటె ప్రియమైనవి కదా!" గ్రామము మనకేమి చేసిందని కాకుండా మనం ఏం చేస్తున్నామనేదే ముఖ్యమని మార్పు మన అని పదం మరచి నా తోటి మార్పు ప్రారంభించాలని ఎవరో వస్తారు ఏం చేస్తారో అని కాకుండా ఆశయం లేనోడు బీదవాడు పదును పెట్టి ప్రయత్నం చేసి చూడు జీవితం ఎలా ఉంటుందో అని అన్నారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు లోను కాకూడదని డాక్టర్ చేతిలో కత్తిలా తయారు కావాలని అన్నారు.162 వ వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలో కబడ్డీ పోటీలు గత ఐదు రోజులుగా నిర్వహించడంతోపాటు మహిళలకు రంగోలి కార్యక్రమం వివేకానందుని విగ్రహ సమీపంలో నిర్వహించారు.కబడ్డీ పోటీలలో వివిధ గ్రామాల నుండి 10 జట్టులు పోటీ పడగా అందులో మొదటి విజేతగా మండల పరిధిలోని రాంపూర్ తాండ జట్టు నిలిచింది రెండవ ధారూర్ జట్టు నిలిచాయి.మొదటి బహుమతి 5000 రూపాయలు రెండవ బహుమతి 2000 రూపాయలు ట్రోఫీ అందజేశారు.గ్రామం నుండి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి సేవ కార్యక్రమాలు చేసిన వారికి ముఖ్య అతిథులు చేతులు మీదుగా శాలువాలు కప్పి సన్మానించడం జరిగింది వివేకానంద జయంతి సందర్భంగా గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 22 మంది యువకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు కే.వేణుగోపాల్ రెడ్డి. వికారాబాద్ రూరల్ సీఐ రఘు రాములు.ధారూర్ ఎస్ఐ పి. వేణుగోపాల్ గౌడ్.కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాల్ మొహమ్మద్.రిటైర్డ్ ఎస్ఐ శివకుమార్.రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ప్రభు లింగం. మండల ఎంపిటిసిల పోరం మాజీ అధ్యక్షులు బసప్ప.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి. దొంద్రంపల్లి బసవరాజ్.బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కానేంగారి అనంతయ్య. గ్రామ అధ్యక్షులు వెంకటేశం. వివేకానంద కమిటీ గౌరవ అధ్యక్షులు వగ్గని శ్రీశైలం.అధ్యక్షులు బి. మణికంఠ రెడ్డి.కమిటీ సభ్యులు కానేంగారి శ్రీనివాస్.నరేష్. వీరన్న.నరేష్.నాగరాజు.వీరు. నవీన్.చారి.మహేష్.ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నేతల దౌర్జన్యం.. కరీంనగర్ కలెక్టరేట్‌లో రసాభాసగా ముగిసిన సమీక్షా సమావేశం

కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. రైతుల పక్షాన ప్రశ్నించినందుకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నేతలు దౌర్జన్యానికి దిగారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆయన్ను పోలీసులు బలవంతంగా బయటకు లాక్కెళ్లారు. ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాల గురించి చర్చ జరిగింది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా.. ఆయన్ను కౌశిక్ రెడ్డి నిలదీశారు. ఏ పార్టీ తరపున మాట్లాడుతున్నావంటూ ప్రశ్నించారు. దళితులు, రైతుల పక్షాన కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. దీంతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలో పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం నెలకొంది. అది కాస్త తోపులాటకు దారితీయడంతో కౌశిక్ రెడ్డిని పోలీసులు బలవంతంగా బయటకు తీసుకెళ్లారు. కాగా, బయటకు వచ్చిన అనంతరం పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేని అంటూ చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్ తరపున మాట్లాడితే మేం చూస్తూ కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఏ పార్టీ అని అడిగితే దాడి చేసినట్టా అని నిలదీశారు. వందల మంది పోలీసులతో నన్ను లాక్కొచ్చారని చెప్పారు. కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టంచేశారు.

## మల్లన్న క్షేత్రంలో భక్తుల సందడి

**చేర్యాల, జనవరి 12 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్త జనులతో కిటకిటలాడింది. శనివారం సాయంత్రం కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ప్రైవేటు, ఆలయ నిర్వహణలో ఉన్న దాతల గదులను అద్దెకు తీసుకుని రాత్రికి బస చేశారు. అనంతరం ఆదివారం వేకువ జామునే నిద్రలేచి కోనేటిలో పవిత్రంగా స్నానాలు ఆచరించారు. స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశ ఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీర్చుకోవడంతో పాటు కోరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు తయారు చేసి కొండ పైన ఉన్న ఎల్లమ్మ తల్లికి బొనాలు సమర్పించారు. మరి కొందరు రాతి గీరల వద్ద ప్రదక్షణలు, కొడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి తమ కోరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రామాంజనేయులు, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు భోగి పండ్లు ఎందుకు పోస్తారు? పురాణాలు ఏం చెబుతున్నాయి?

తెలుగు రాష్ట్రాల ప్రజలు జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరుపుకునే ఈ సంబురాల్లో భాగంగా మొదటి రోజు భోగి పండుగ నిర్వహిస్తారు. ఇది ముఖ్యంగా వ్యవసాయం ఆధారంగా జీవనం సాగించే రైతుల పండుగ. ప్రతి లోగిలి ధాన్యరాశులతో కళకళలాడుతూ దర్శనమిస్తుంది. గతంలో అనుభవించిన కష్టాలకు ముగింపు పలుకుతూ 'భోగి'తో భోగ భాగ్యాలను తమ జీవితంలోకి ఆహ్వానిస్తారు. గోదాదేవి రంగనాథుణ్ని చేపట్టిన రోజు కూడా ఇదే. భోగి నాడు చిన్నపిల్లలకు భోగి పండ్లు పోసే సంప్రదాయం ఉన్నది. ఈ సంప్రదాయం వెనుక ఆరోగ్యకరమైన కారణం కూడా ఉంది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. రేగు పండ్లను తల మీద పోయడం వల్ల పిల్లల మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోయి నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని భావిస్తారు. తల పైభాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. భోగి పండ్లను పోసి దాన్ని ప్రేరేపితం చేస్తే, పిల్లల్లో జ్ఞానం పెరుగుతుందని ఒక నమ్మకం. రేగుపండ్లు, చెరకుగడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలను భోగి పండ్లుగా వాడతారు.

## అంబరాన్నంటిన సిఎంఆర్ మోడల్ స్కూల్ సంబరాలు

-మొదటిపేజీ తరువాయి

కార్పొరేట్ విద్య సంస్థలకు ధీటుగా సిఎంఆర్ విద్య సంస్థలను స్థాపించి 25ఏళ్లు పూర్తి చేసుకోవడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులను జీవితంలో ఉన్నతంగా స్థిరపడేలా సహకారమందించిన ఏకైక సంస్థగా నిలిచిందని వక్తలు ప్రసంగించారు.

**అంచెలంచెలుగా కష్టపడి ఎదిగిన- మాజీ మంత్రి మల్లారెడ్డి**

ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. నేను పూలమ్మినా, పాలమ్మినా, బోర్ వెల్ నడిపినా, స్కూల్, కాలేజీలు, మెడికల్ కాలేజీలు, హాస్పిటల్ పెట్టి ఎలాంటి మాయ లేకుండా కస్టపడి అంచాలంచెలుగా ఎదుగుతూ నేడు ఈ స్థాయికి ఏదిగానని తెలిపారు. నేడు టెక్నాలజీ మీదనే జీవితాలు కొనసాగుతున్నాయని, విదేశాల్లో ఇప్పటికే రోబోలతోనే అన్ని పనులు నిర్వర్తిస్తున్నారని, మనుషులు చదువు లేకుండా జీవనం కొనసాగించడం అసాధ్యమని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే చదువును సద్వినియోగం చేసుకున్నప్పుడే సాధ్యమవుతుందని తన ప్రసంగంతో విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని నింపారు. తను పాలు పూలు అమ్మిన రోజులు నేడు లేవని, నేడు చదువు లేకపోతే బతుకు దెరువు ఉండదని ఆయన చమత్కార మాటలతో విద్యార్థులు కేరింతలు వేశారు. విద్యార్థులు కూడా చిన్నప్పటి నుండి కష్టపడి చదివి మంచి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. పిల్లలకు సెల్ ఫోన్ లు ఇవ్వకుండా చదువు పై శ్రద్ధ పెట్టేలా తల్లి దండ్రులు చూడాలని సూచించారు. మారుతున్న కాలానికి, పెరుగుతున్న టెక్నాలజీకి అణుగుణంగా విద్యార్థులు వారి తల్లి దండ్రులు మారాలన్నారు.

కార్పొరేట్ సంస్థలకు ధీటుగా సామాన్య విద్యార్థులకు అండగా సిఎంఆర్

కార్పొరేట్ విద్య సంస్థలలో చేర్పించాలంటే సామాన్యులు మధ్య తరగతి తల్లిదండ్రులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు స్థోమతకు మించిన పరిస్థితి ఉంటుందని, కానీ కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా సిఎంఆర్ విద్యా సంస్థలు ఏర్పాటు చేసి అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ 25 ఏళ్లు పూర్తి చేసుకొని సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమని సీఎంఆర్ స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

సిఎంఆర్ విద్యా సంస్థలు స్థాపించి సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా వివిధ క్రీడలు, ఆటల పోటీలు నిర్వహించారు. వివిధ ఆటల పోటీలు చదువులో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహక బహుమతులను అందజేసి ప్రోత్సహించారు.

సిల్వర్ జూబ్లీ వేడుకల్లో నృత్య ప్రదర్శనలతో అదరగొట్టిన విద్యార్థులు సీఎంఆర్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు దేశ భక్తి, జానపదం, భక్తి పాటలతో నృత్యాలు చేసి వీక్షకులను ఆకట్టుకునేలా అలరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పిల్లలు ప్రదర్శనలు తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. సిఎంఆర్ విద్యా సంస్థలలో తమ పిల్లల ఉన్నతంగా ఎదిగే అవకాశం కల్పిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ వేడుకల్లో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ ప్రతినిధులు చింతల మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, జానకిరామ్, కోలా వెంకటేష్, బోసాని బాలరాజు, డానియల్ రాజు, రాంబాబు, మహేష్, రవి, వినోద్, స్కూల్ ప్రిన్సిపాల్ చక్రవర్తి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని సిఎంఆర్ విద్యా సంస్థల ఔన్నత్యం పై ప్రసంగించారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి.. హరీశ్‌రావు పిలుపు

స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని యువతకు మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## యాలాల మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా దేవనూర్ మాజీ సర్పంచ్ శివ కుమార్ ను ఎన్నిక

**యాలాల్ జనవరి 12 ప్రజాజ్యోతి**



వికారాబాద్ జిల్లా యాలాల మండలం బిజెపి పార్టీ నూతన అధ్యక్షునిగా దేవనూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శివకుమార్ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు యలల మండల ముఖ్య నాయకులకు అందరికీ కార్యకర్తలకు ధన్యవాదాలు మండలంలో ఉన్న పార్టీ కార్యకర్తలను నాయకులను కలుపుకొని బిజెపికి మండలంలో పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బిజెపి జెండా నీ ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## తండాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున మన ప్రజా ప్రభుత్వం

**– సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్**





**బషీరాబాద్ జనవరి 12 ప్రజాజ్యోతి**

బషీరాబాద్ మండలం లోని తౌర్య నాయక్ తండా, పర్య నాయక్ తండాలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారం తో ఎస్ డి ఎఫ్ ఆరు లక్షల మంజూరు అయిన నిధులతో ఆదివారం రోజు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ టెంకాయ కొట్టి పూజా చేసి సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో ప్రతి ఒక్క తండా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని ఆయన పేర్కొన్నారు . మండలంలోని అన్ని తండాలకు గ్రామాలకు అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనూప్, నరేష్ రాథోడ్ , గోపాల్ ,రవి , కాశీనాథ్, చందర్, నారాయణ ,గణేష్, ప్రేమ్, నగేష్, అంబధాస్ గ్రామ నాయకులు ,పార్టీ కార్యకర్తలు మరియు తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎంపీ పార్టీ పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, జీజా బాయి 427 వ జయంతి

**– నివాళులు అర్పించిన బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్**

**పరిగి, జనవరి 12 (ప్రజాజ్యోతి):**



బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ మాతృమూర్తి రాజమాతా తన కొడుకు ఛత్రపతి శివాజీని చక్రవర్తిని చేయడమే కాకుండా, సమస్త భారతదేశ మహిళలకు బ్రాహ్మణుల ద్వారా రాయబద్ధ మనుస్మృతి గులాంగిరి నుండి విముక్తిని అందించిన సామాజిక, రాజకీయ గురువు రాజమాత జీజాబాయి అని బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్ అన్నారు. రాజమత జీజాబాయి 427 వ జయంతి అదేవిధంగా స్వామి వివేకానంద జయంతిని పాత్లావత్ గట్యా నాయక్ పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శూద్ర, అతిశూద్రులకు ఆయుధ నిరకరణ ఉన్న రోజుల్లో కత్తి చేత పట్టించి, బ్రాహ్మణ ధర్మమైన మనుస్మృతిని ఎదిరించి, ఈ దేశం లో సమానత్వం రావాలంటే బ్రాహ్మనిజాన్ని కుక్కటి వేళ్ళతో సహ పికి వెయ్యాలి అప్పుడే సమానత్వం వస్తుంది అని అన్నారు. మహనీయుల జయంతి సందర్భంగా పరిగి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. మూల వాసులందరికి హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ యూవత మహనీయుల అడుగుజాడల్లో నడువాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, బీఎంపీ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, జేఏసీ జిల్లా అధ్యక్షులు ముకుంద నాగేశ్వర్, బీఎంపీ దోమ మండల అధ్యక్షులు కేతావత్ రవీందర్ నాయక్, యువ నాయకులు యం శ్రవణ్ కుమార్, బాలకృష్ణ నాయక్, శ్రీను, యం రవీందర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వామ్మో ఆ ఊర్లో విషపు నీళ్లు ! గుట్టు చప్పుడు కాకుండా జిప్సం తయారీ

**-కలుషితమవుతున్న భూగర్భ జలాలు**
**-పట్టించుకోని అధికారులు**

**తాండూర్ జనవరి 12 ప్రజా జ్యోతి :**



వామ్మో ఆ ఊర్లో ఎటు చూసిన మంచినీళ్లు విషపు నీళ్లుగా మారాయి. ఇది నిజం పంపు మోటర్ల (బోరింగ్)ల నుండి వచ్చిన నీటిని పట్టుకొని వాసన చూస్తే అచ్చం ఏదో ఆయిల్ తో కూడిన విషపు వాసన వస్తుంది. అభం శుభం తెలియని చిన్నారులకు దాహం వేసిన సమయంలో గ్రామపంచాయతీ వద్ద ఉన్న బోరు వద్దకు వెళ్లి అవే విషపు నీళ్లను సేవించడం అలవాటుగా మార్చుకున్నారు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గుంత బాస్పల్లి గ్రామంలోని బోరు బావుల నుండి విషపు వాసనతో కూడిన ఏదో ఆయిల్ కలిసిన నీళ్లు వస్తున్నాయి. ఆ గ్రామానికి సరిహద్దు ప్రాంతాలైన కరణ్ కోట్ గ్రామ రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ భూములతో పాటు మల్కాపూర్, మిట్టబాస్పల్లి గ్రామ శివారులోని భూములలో గుట్టు చప్పుడు కాకుండా జిప్సం తయారీ కొనసాగిస్తున్నారు నిర్వాహకులు. ఇంత జరిగినా కూడా రాజకీయ ప్రోత్సలంతో ఉన్న జిప్సం తయారీ నిర్వాహకుల వత్తిడి కారణంగా అటువైపు అధికార యంత్రం కన్నెత్తి కూడా చూడని దుస్థితి నెలకొంది. అమృతం లాంటి నీటిని సేవించిన ఆ గ్రామ ప్రజలు ప్రస్తుతం విషపు నీళ్లను సేవించే పరిస్థితి దాపురించిందని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పంపు చెట్ల తో పాటు గ్రామంలో మంచినీటి సరఫరాకు వేసిన బోర్ మోటర్లలో ఎక్కడ చూసినా విషపు నీటినే చిమ్ముతున్నాయి. గ్రామ సరిహద్దులో కొనసాగుతున్న జిప్సం కంపెనీలను మోసివేయాలంటూ నిరసన ధర్నాలు చేపట్టిన ఫలితం లేదని గ్రామ ప్రజలు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో ప్రజలకు మభ్యపెందుకు రాజకీయ నాయకులతోపాటు అధికారి యంత్రాంగం ఇచ్చిన హామీ అక్కడితోనే ఆగిపోయినట్లు గ్రామ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు దాహం తీర్చుకునేందుకు ఆ నీటినే సేవించే పరిస్థితి ఉంది. కూలీ పనులు చేసుకుని పూట గడిపే ఆ కుటుంబాలలో జరగరానిది ఏదైనా జరిగితే ఏం చేయాలో కూడా తెలియని పరిస్థితి నెలకొందని గ్రామ ప్రజలు చెప్పున్నారు. అంతేకాకుండా వ్యవసాయ పనుల కోసం వెళ్లిన కూలీలకు సైతం చర్మవ్యాధులువస్తున్నాయని చెప్తున్నారు. గ్రామం పైన అధికారులు స్పందించకపోతే ఆ ఊరు ప్రజలు మొత్తం విషపు నీళ్లనే వాడుకోవలసిన అంధకార దుస్థితి నెలకొంది. జిప్సం తయారీకి ప్రభుత్వ అనుమతులు రద్దు చేసినప్పటికీ గుట్టుగా జిప్సం తయారీని కొనసాగిస్తున్నారు నిర్వాహకులు. ఇదేంటని ఎవరో ఒకరు అడగడానికి వెళితే ఏం చేసుకుంటారో చేసుకోండని భయాందోళనకు గురి చేస్తున్నారని గ్రామ ప్రజలు చెప్తున్నారు. ఇప్పటికైనా భూగర్భజల అధికారులతో పాటు పాలకులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## స్వామి వివేకానంద అందరికీ స్ఫూర్తిదాయకం

**– టిపియుఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ మహేంద్ర బహదూర్**

**పరిగి, జనవరి 12 (ప్రజాజ్యోతి):**




స్వామి వివేకానంద జయంతిని ఆదివారం పరిగి పట్టణము తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయ యువజన దినోత్సవంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ మహేంద్ర బహదూర్ మాట్లాడుతూ భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచం నలుమూలల వ్యాపింప చేసినటువంటి మహనీయులు స్వామి వివేకానంద మనందరికీ స్ఫూర్తిదాయకుడని వారు బోధించిన అంశాలను యువకులు పాటిస్తూ భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా మార్చడంలో కృషి చేయాలని దేశభక్తి జాతీయభావం అందరిలో పెంపొందించాలని, అదేవిధంగా మహోన్నత గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని తెలిపారు. అనంతరం పరిగి మండల విద్యాధికారి గోపాల్ మాట్లాడుతూ ఇనుప కండరాలు ఉక్కు నరాలు కలిగిన 100 మంది యువకులను నాకు ఇచ్చినట్లయితే దేశం యొక్క రూపు రేఖలను మార్చుతానని స్వామి వివేకానంద తెలిపారని, ప్రస్తుత తరుణంలో యువత చెడు వ్యసనాలకు బానిసవుతుందని వారందరిని సక్రమమైన మార్గంలో తీసుకెళ్లేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, నియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్ యాదవ్, జిల్లా బాధ్యులు లక్ష్మణ్, గోపాల్, వెంకట్, మండల బాధ్యులు శ్రీనివాస్, రాజశేఖర్, రాకేష్, మధుకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- జాతీయ మాదిగ కళామండలి అధ్యక్షుడు ఎన్ వై అశోక్**

**బషీరాబాద్ జనవరి 12 ప్రజా జ్యోతి**



హైదరాబాద్ నగరంలో ఫిబ్రవరి 7న జరగబోయే వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ మాదిగ కళామండలి వేదిక అధ్యక్షుడు ఎన్ వై అశోక్ అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొనిగేరి నరసింహులు, ఎమ్మెస్ జిల్లా ఉపాధ్యక్షుడుకృష్ణ మాదిగ,జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ, ఆధ్వర్యంలో శనివారం రోజు వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి సంబంధించిన ప్రదర్శన రథం బషీరాబాద్ మండల కేంద్రంలో కి రావడం జరిగింది. భారీగా డబ్బులతో స్వాగతం పలికి జాతీయ మాదిగ మండలి ఎన్ వై అశోక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మండల కేంద్రంలో రథోత్సవంతో ర్యాలీగా జీవన్గి గ్రామానికి చేరుకొని అక్కడ జీవన్గి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, యువకులు బర్వాల నుంచి గాంధీ బొమ్మ వరకు భారీగా డప్పులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంలో జాతీయ మాదిగ కళామండలి వేదిక అధ్యక్షుడు ఎన్ వై అశోక్ అన్న మాట్లాడుతూ మందకృష్ణ మాదిగన్న 30 సంవత్సరాలు ఏబిసిడి వర్గీకరణ గురించి పోరాటం చేయడం జరిగింది ఎందుకంటే 59 కులాల్లో ఒక్క కులానికి మాత్రమే అన్ని పాలాలు అందుతున్నాయి మిగతా 57 కులాలు నష్టపోతున్నాయని నినాదంతోనే మిగతా కులాలకు కూడా న్యాయం జరగాలని ఒక సిద్ధాంతం తోని న్యాయం జరగాలని వారి పోరాటమని పేర్కొన్నారు. అదేవిధంగా ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైందని ఏబిసిడి వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చుని ధర్మాసనం తీర్పు ఇచ్చింది కానీ ఇక్కడ మన అన్నదమ్ములైనటువంటి మాల కులస్తులు అడ్డు వేయడం జరుగుతుందని కాబట్టి ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు బషీరాబాద్ మండలం నుంచి జీవన్గి, గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని ప్రతి ఒక్కరు డబ్బుతో నగరానికి చేరుకుని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అక్కడనుండి రథం మర్పల్లి గ్రామానికి చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ,ఆనంద్ మాదిగ కిష్టప్ప మాదిగ, ప్రకాష్ మాదిగ, శివాజీ మాదిగ, మహేందర్ మాదిగ,అంజిలప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆశన్న మాదిగ, పేర్కంపల్లి వెంకట్ మాదిగ, సునీల్ మాదిగ, జగదీష్ మాదిగ, పరుశురాం మాదిగ,భీమప్ప మాదిగ, గోపాల్ మాదిగ, శ్రీశైలం మాదిగ, బసప్ప మాది, సుభాష్ మాదిగ, నర్సింలు మాదిగ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంఆర్పీఎస్, ఎం.ఎస్.పి, అనుబంధ సంఘాలు, వివిధ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, గ్రామాల నుంచి వచ్చిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల ఖాతాల్లోకి వేతనాలు

**-సీఎం నిర్ణయంతో హర్షం వ్యక్తం చేసిన జీపీ కార్మికులు**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, -డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,**

**-మంత్రి సీతక్కల చిత్రపటాలకు పాలాభిషేకం**

**తాండూర్ జనవరి 12 ప్రజా జ్యోతి:**



ఎన్నో ఏండ్ల కలను నిజం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని పంచాయతీ కార్మిక సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు నేరుగా వారి ఖాతాల్లోకి వేతనాలు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో పంచాయతీ కార్మికుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆదివారం రోజు వికారాబాద్ జిల్లా తాండూర్ ఎమ్మెల్యే ప్రజా (భవన్) క్యాంపు కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ల చిత్రపటాలకు తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జేపీసీ తరఫున పాలాభిషేకం చేశారు. అనంతరం పంచాయతీ కార్మిక సంఘం నాయకుడు బాలరాజ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లి స్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల అధ్యక్షులు బి రాజు, బి గోవిందు, పి నర్సింలు, ముజాహిద్,పెద్దేముల్ మండల అధ్యక్షులు పి నర్సింలు, కృష్ణ, బసప్ప, రామకృష్ణ, ప్రేమ్ సింగ్, కె ఆనందం, చంద్రప్ప, యాలాల్ మండల ప్రతినిధులు పి నర్సింలు ఉద్యోగ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బషీరాబాద్ మండలంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**- జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు**

**- బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్**

**బషీరాబాద్ జనవరి 12 ప్రజా జ్యోతి**



బషీరాబాద్ మండలంలో ఎక్మాయి, దామర్ చెడ్, నవల్గా,వివిధ గ్రామాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంలో జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్, నవల్గా గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత, భారతదేశ గొప్పతనాన్ని ప్రతిష్టతను, విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని అన్నారు. నిరంతరం వెలిగే సూర్యుడిని చూసి చీకటి భయపడుతుంది అలాగే నిరంతరం శ్రమించే వాడికి ఓటమి భయపడుతుంది అంటూ యావత్ యువలోకానికి స్ఫూర్తి నింపిన గొప్ప మేధావి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు వెళ్లకుండా మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాన్ని ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ గౌడ్, రాజన్న, అంజలయ్య, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మంజాను ఉపయోగిస్తే కఠినమైన చర్యలు

**- టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఆంజనేయులు**




**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 12(ప్రజా జ్యోతి):**

చైనా మాంజాను ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు హెచ్చరి ంచారు. తాండూరు పట్టణంలోని గాలిపటాలు అమ్మే దుకాణంపై దాడి చేసి షాపు యజమాని సచిన్ నుండి సుమారు రూ. 6,400 ల విలువ గల 32 ప్యాకెట్ల, ప్రభుత్వ నిషేధిత చైనా మంజాను స్వాధీనం చేసుకొని తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది అని టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత చైన మంజా లను వాడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు హెచ్చరించారు.

## ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న వింటేజ్ స్కూల్ యాజమాన్యం.

**- పండగ పూట విద్యార్థులపై చదువుల భారం.**

**-ఒత్తిడి ఎక్కువై ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థులు పట్టించు కోని మండల విద్యాధికారి.**



**మోమిన్ పేట్ జనవరి 12 (ప్రజాశక్తి )**

మోమిన్ పేట్ మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్రాంతి హాలిడేస్ ఇవ్వడం జరిగింది సంక్రాంతి హాలిడేస్ లో హాలిడేస్ ఇవ్వకుండా వింటేజ్ స్కూల్ యాజమాన్యం ఆదివారం పాఠశాలలో తరగతులు నిర్వహించారు ఏమిటని అడిగితే ఏంచేస్తారు చేసుకోండి మా ఇష్టం అన్నారు అధిక ఫీజులు వసూలు చేయడమే వారి ఉద్దేశం విద్యార్థుల పై ఒత్తిడి ఎక్కువై ఆత్మహత్యలకు దారి తీసే అవకాశం ఉంది అని నడిపించడం విద్యార్థులకు ఇబ్బందులు పెట్టడం జరుగుతున్నట్లు సమాచారం పాఠశాల యజమాన్యం ఫీజులు రాబట్టటానికి పాఠశాల కొనసాగిస్తున్నట్లు సమాచారం వినికిడి విద్యార్థులు సంక్రాంతి హాలిడేస్‌లో ఆటపాటలలో ఆడుకునే సమయము లో పాఠశాలను నడిపించడం ఎంతవరకు సమంజ సమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పాఠశాల ఎందుకు కొనసాగి స్తున్నారని అడిగితే సబ్జెక్టులో పోర్షన్ కంప్లీట్ కాలేదు అని సమా చారం వినిపిస్తుంది. విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజులు రాబట్ట టానికి కొనసాగిస్తున్నారని ప్రజల ఆరోపణ లు మెండుగా ఉన్నాయని తెలిపారు ఎంఈఓ వివరణ ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలు ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనసాగించాలి దానికి వ్యతిరేకంగా కొనసాగించే చర్యలు తీసుకుంటామని వారు అన్నారు స్కూల్ యాజమాన్యం మాకు ఎలాంటి వివరణ ఇవ్వలేదని ఆయన తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కొడంగల్ జనవరి 12 ప్రజా జ్యోతి న్యూస్:**

కోడంగల్ మున్సిపల్ లోని పాత కోడంగల్ తండాకు చెందిన రమణి బాయి మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్ గుప్త ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు స్థానిక కౌన్సిలర్ శంకర్ నాయక్ చేత అందజేశారు, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు.

## మద్దూర్ మండలంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి12:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని పెదిరిపాడ్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భారతదేశ యువతకు స్ఫూర్తి దాయకుడైన వివేకానంద గారి ఆదర్శాలను గుర్తు చేసుకుంటూ పలు కార్య క్రమాలు నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించడం ద్వారా ఆయన జీవితం మరియు బోధనలకు గౌరవం తెలిపారు. యువతను ఉద్దేశించి సదస్సులు నిర్వహించి, ఆయన ఆదర్శాలను ప్రచారం చేశారు. వివేకానంద గారి జీవితం ఆధారంగా నాటకాలు, కవితలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల ద్వారా యువత తమలోని శక్తిని గుర్తించుకొని దేశ సేవకు కట్టుబడి ఉండాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ కమిటీ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ మృతి పట్ల పలువురు సంతాపం

**నాగర్ కర్నూల్ జనవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**




కొన్ని నెలలు గా అనారోగ్యం తో బాధ పడుతున్న అంగన్వాడి టీచర్ జోగు పద్మ శని వారం రాత్రి హైదరా బాదు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. మండల కేంద్రంలో ఆదివారం రోజు స్వగృహంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు బంధువులు పాల్గొని పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేస్తూ సానుభూతి తెలియజేశారు. అనంతరం చనిపోయిన జోగు పద్మ భర్త దేవస్వామీ కు రాజకీయంగా పలుకుబడి ఉన్న క్రమంలో పలువురు పెద్ద ఎత్తున తరలివచ్చి సంతాపం వ్యక్తం చేస్తూ ఆయనను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముసలి దామోదర్ రెడ్డి,తూడి హర్షవర్ధన్ రెడ్డి,కొంగలి నాగరాజు,మహమ్మద్ ఫరీదుద్దీన్,పంతులు జోగు బాలయ్య,కావాలి యాదగిరి,వట్టేపు వెంకటయ్య,మహమ్మద్ అల్తాఫ్ వెంకటేష్,శివ, తదితరులు ఉన్నారు

# ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ, వార్డు సభలు

- నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేయాలి
- అధికారులకు కలెక్టర్ ప్రతీక్ జైన్ దిశానిర్దేశం

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి12 (ప్రజా జ్యోతి):**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదివారం క్యాంప్ కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ .12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి(ధరణి )పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. క్షేత్రస్థాయి సందర్శన జరిపి భూమి వ్యవసాయానికి యోగ్యమైనదా? కాదా? అన్నది నిర్ధారించాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, అలాగే గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రెవెన్యూ అధికారులతో కమిటీలను నియమించుకుని విలేజ్ మ్యాప్, గూగుల్ మ్యాప్ ఆధారంగా వ్యవసాయ యోగ్యమైన భూములను నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 20వ తేదీ లోపు క్షేత్రస్థాయి సందర్శన ప్రక్రియను పూర్తి చేయాలని గడువు విధించారు. 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వివరాలను వెల్లడిస్తూ, గ్రామ సభ ఆమోదం పొందిన మీదట సంబంధిత పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేల రూపాయలు అందించేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వ్యవసాయ కూలీ కుటుంబాలు ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల గుర్తింపులో ఎంపీడీవోలు, ఏపీవోలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేసే విషయంలోనూ క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి ఆదాయం, భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా, పాత కార్డులలో మార్పులు చేర్పులను సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ఎక్కడ కూడా డూప్లికేట్, డబుల్ రేషన్ కార్డులు జారీ కాకుండా పకడ్బందీ పరిశీలన చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. విమర్శలకు ఆస్కారం లేకుండా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను, గ్రామ సభలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి సందర్శంగా సేకరించిన వివరాలను, గ్రామ సభలో చేసిన తీర్మానాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. గ్రామసభల నిర్వహణకు కనీసం రెండు రోజుల ముందే సంబంధిత గ్రామాలు, వార్డుల ప్రజలకు ముందస్తుగా సమాచారం తెలియజేయాలని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులకు తావు లేకుండా గ్రామసభలు సాఫీగా జరిగేలా. చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డీఆర్డీఓ శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు వాకింగ్ చేయడం అలవాటుగా చేసుకోవాలి

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకింగ్ పోటీలు
- విజేతలను సన్మానించిన ఎమ్మెల్యే

**నాగర్ కర్నూల్ జనవరి 12( ప్రజా జ్యోతి ప్రతినిధి)**



వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామం, వాకింగ్, యోగ చేయడం అలవాటుగా చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట స్టేడియం నందు మార్నింగ్ వాక్ లో భాగంగా వాకింగ్ (నడక) పోటీలను ఏర్పాటు చేశారు. వయస్సుల వారీగా నాలుగు కేటగిరులుగా విభజించి వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. 40-50 ఏళ్ల వయస్సు మధ్య వారికి పోటీ నిర్వహించగా ప్రథమ బహుమతి ఎల్. చందునాయక్, ద్వితీయ బహుమతి భాస్కర్, తృతీయ బహుమతి నాగ గెలుపొందారు. 30- 40 ఏళ్ల మధ్య వయస్సు గలవారిలో ప్రథమ బహుమతి నారాయణ, ద్వితీయ బహుమతి హన్మ, తృతీయ బహుమతి స్వామి గెలుపొందారు. 50-60 ఏళ్ల మధ్య వయస్సు గల వారిలో ప్రథమ బహుమతి నిరంజన్, ద్వితీయ బహుమతి స్వామినాథ్, తృతీయ బహుమతి బిచ్చనాయక్ లు గెలుపొందారు. పదిహేను సంవత్సరాల లోపు చిన్నారులకు రన్నింగ్ పోటీ నిర్వహించగా ప్రథమ బహుమతి వరుణ్ చౌహాన్, ద్వితీయ బహుమతి హర్షిత్, తృతీయ బహుమతి రేవంత్ రాథోడ్ లు గెలుపొందారు. గెలుపొందిన వారికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ క్యాంపు కార్యాలయం నందు శాలువతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు కాసేపు వాకింగ్ చేయడం వల్ల ఎముకలు గట్టి పడడం, కండర శక్తి పెరగడం, గుండెకు రక్త ప్రసరణ బాగా జరుగుతుందన్నారు. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరానికి చెమట పట్టేలా నడవటం వల్ల బాడీలోని వ్యర్థాలు బయటకు వెళ్లడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం, మధుమేహం, పక్షవాతం, బీపీ లాంటి వంటి దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా నియంత్రించవచ్చునని అన్నారు. వాకర్స్ సభ్యులను మరింత ప్రోత్సహించడానికి ఈ నెల 24న టీ షర్ట్స్ అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భగీరనాథ్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి నాగేశ్వర్ రావు, గౌరవాధ్యక్షుడు చందునాయక్, గౌరవ సలహాదారులు నర్సోజి, ఎంపీడీవో రాఘవులు, బషీర్, ఖదీర్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఘన స్వాగతం

నాగర్ కర్నూల్ జనవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఆదివారం తిమ్మాజీపేట్ మండల పరిధిలో మరికల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు పుష్పగుచ్చం ఇచ్చి గజమాలతో ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం లికారు. అనంతరం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలం లోని పోతిరెడ్డి పల్లి గ్రామంలో 3 కోట్ల 41 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ శాసన మండలి సభ్యులు కూచుకుల్ల దామోదర్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ నాగర్ కర్నూల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ తో కలిసి అభివృద్ధి పనులను



శంకుస్థాపన చేశారు. అదే విధంగా జిల్లా అధికార యంత్రాంగం తో పాటు భారీ ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ శ్రీనివాస్ బహదూర్, మల్లయ్య గౌడ్,చిలుక వివేక్ రెడ్డి, షేక్ ముబారక్, దానం బాలరాజు, మధవులు, లక్ష్మీనారాయణ, చిలుక భాస్కర్ రెడ్డి, మహమ్మద్ ఉస్మాన్,అబ్దుల్ రావుఫ్, ముసలి దామోదర్ రెడ్డి, మాలే భాస్కర్ గౌడ్, హర్షవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కాళ్ళ వరుణ్ కుమార్ అబ్దుల్ వాసిఫ్, మహమ్మద్ షేరు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు

# కష్టమర్ల పట్ల ఎల్లప్పుడూ నమ్మకంగా ఉండాలి

- కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి
- యువతకు ఉపాధి కల్పించాలి మున్సిపాలిటీ చైర్మన్ యడ్మ సత్యం
- యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్

కల్వకుర్తి, జనవరి 12 (ప్రజా జ్యోతి):

నేటి సమాజంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఎల్లప్పుడూ కష్టమర్ల నమ్మకాన్ని కలిగి ఉండాలని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని జెపి నగర్ సమీపంలోని గ్లోబల్ స్మార్ట్ సిటీ వెంచర్ లో గ్లోబల్ ఇన్ఫ్రా ప్రాజెక్టు వారి మొదటి వార్షికోత్సవ కార్యక్రమం, అలాగే గ్లోబల్ ఇన్ఫ్రా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి,మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ గ్లోబల్ ఇన్ఫ్రా మేనేజ్మెంట్ యువతకు ఆదర్శంగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అలాగే గ్లోబల్ ఇన్ఫ్రా మొదటి వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం గర్వకారణం అన్నారు. గ్లోబల్ ఇన్ఫ్రా వారు ఒక సంవత్సర కాలంలో ఈ ప్రాంత సాధారణ ప్రజల ఆశయాలకు అనుగుణంగా అద్భుతమైన వెంచర్లు చేసి కష్టమర్లకు అందిస్తూ కష్టమర్ నమ్మకాన్ని కలిగి ఉండడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. నేటి పరిస్థితుల్లో బంగారం కంటే భూమి విలువైనది. ప్రతి ఒక్కరూ, భూమిని



నమ్ముకొని పెట్టుబడి పెట్టండి అది మీ భవిష్యత్తు తరాలకు భరోసాగా ఉంటుందని అన్నారు. రాబోయే తరాలకు భూమిపై పెట్టుబడి పెట్టడానికి ఓ నమ్మకాన్ని కలిగించడానికి గ్లోబల్ ఇన్ఫ్రా ఒక సంస్థగా ఏర్పడడం సంతోషకరమన్నారు. గ్లోబల్ ఇన్ఫ్రా వారు నమ్మకంగా పనిచేయండి, కష్టమర్లకు మంచి నమ్మకాన్ని ఇవ్వాలని సూచించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం అన్నారు. యువత అవకాశాలను సద్వినియోగం చేసుకొని,ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం గ్లోబల్ ఇన్ఫ్రా చైర్మన్ జగదీశ్వర్, మేనేజింగ్ డైరెక్టర్స్ రమేష్, మహేష్, ఫైనాన్షియల్ ఆఫీసర్ వంశీ కృష్ణ, కౌన్సిలర్స్ శ్రీనివాసులు, బాలు నాయక్, నాయకులు బీజేవైఎం జిల్లా కార్యదర్శి దన్నోజు నరేష్ చారి, చిన్న, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ శేఖర్ నరసింహా, బాలకృష్ణ, శీను, గ్లోబల్ ఇన్ఫ్రా మార్కెటింగ్ లీడర్స్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేస్తాం

- మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి

కల్వకుర్తి, జనవరి 12(ప్రజా జ్యోతి) :



స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేస్తామని మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజ్ ఆచారి అన్నారు.ఆదివారం కల్వకుర్తి పట్టణ బిజెపి కార్యాలయంలో ఎన్నికైనటువంటి జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద కల్వకుర్తి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్‌లను మాజీ జాతీయ బిసి కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ ఈరాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మీద ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు కూడా పడే అవకాశం లేదు కాబట్టి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో ప్రతి వార్డులో ప్రతి ఊరిలో బిజెపి జెండా ఎగురుతుందని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి పాలకూరల రవిగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి, గుండూరు సర్పంచ్ కిష్టారెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బండెల రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి,కిరణ్ రెడ్డి, శివకుమార్, మండల పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి



అడ్డాకుల, జనవరి 12 (ప్రజా జ్యోతి)

అడ్డాకుల మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భీమన్న యాదవ్, శ్రీనివాసరెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, ఖాజాగోరి, సురేందర్ రెడ్డి, జహంగీర్ గోరి, రవి సాగర్, , సాయి సాగర్, రేవంత్ కుమార్ గౌడ్, ఎరుకలి రమేష్, రాఘవేందర్, స్వామి, రాకేష్, మహేష్, వెంకట్ స్వామి, యాదగిరి, పూర్ణచందర్ గౌడ్, పవన్ కళ్యాణ్, సచిన్ సాగర్, కత్తి శివ, భాస్కర్, నవీన్, శంకర్, కుర్మ, పాల్గొన్నారు.

## భాజపా కల్వకుర్తి మండల అధ్యక్షుడిగా మట్ట నరేష్ గౌడ్...

కల్వకుర్తి, జనవరి12( ప్రజా జ్యోతి):



కల్వకుర్తి భాజపా మండల అధ్యక్షుడిగా తోటపల్లి గ్రామానికి చెందిన మట్ట నరేష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జిల్లా సంస్థ గత ఎన్నికల కమిటీ తనను కల్వకుర్తి మండల అధ్యక్షుడిగా నియమించిందని ఆదివారం మట్ట నరేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మట్ట నరేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో భాజపా కల్వకుర్తి మండల అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు అప్పగించిన జాతీయ మాజీ బీసీ కమీషన్ సభ్యుడు తల్లోజు ఆచారికు జిల్లా సీనియర్ నాయకులతో పాటు మండల సీనియర్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బూత్ స్థాయిలో బీజేపీ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## అన్ని దానాలలో కన్నా రక్తదానం చాలా గొప్పది

నారాయణఖేడ్, (ప్రజా జ్యోతి):




అన్ని దానముల కన్నా రక్తదానం గొప్పదని, రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలు కాపాడ వచ్చు అని బ్లడ్ డోనర్స్ వ్యవస్థా పకులు ముజాహిద్ ఓం ప్రకాష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పల్లవి మోడల్ స్కూల్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 45 మంది యువకులు స్వచ్ఛందం గా రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గ దర్శకుడు, భారత దేశ ఖ్యాతిని, సంస్కృతి సాంప్రదాయాల విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఆదర్శవంతుడు స్వామి వివేకానంద అని అన్నారు. రక్తదానం చేసిన యువకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకార్యదర్శి మునీర్, బ్లడ్ డోనర్స్ సభ్యులు సంతోష్ రావు, బంగారాజు, దశరథ్ కురుమ, పుండరికం, వైద్య సిబ్బంది, డాక్టర్ అరుణశ్రీ, విజయ్, సత్యనారాయణ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో నడవాలి

**- ఎమ్మెల్యే విజయుడు**



**అలంపూర్, జనవరి 12(ప్రజా జ్యోతి):**

స్వామి వివేకానంద స్ఫూర్తితో నేటి యువత ముందుకు నడవాలని ఎమ్మెల్యే విజయుడు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయుడు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.స్వామి వివేకానంద స్ఫూర్తితో నేటి యువత ఆదర్శంగా నడుచు కోవాలని సూచించారు. కోపరేటివ్ చైర్మన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, రిటైర్డ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గంగరాజు ప్రసాదు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, వందేమాతరం ఫౌండేషన్ పోలీస్ చిన్నయ్య, తెలుగు పండితులు కృష్ణమూర్తి, వెంకట్రామయ్య సెట్టి, ఉపాధ్యాయుల వెంకటేష్, అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా స్వామి వివేకానంద యూత్ సభ్యులు సామాజిక కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలని సూచించారు. స్వామి వివేకానంద దేశంలో వివిధ సందర్భాల్లో మాట్లాడిన అంశాలను, ఆయన సూక్తులను కొని యాడారు. అలంపూర్ పట్టణంలో వివేకానంద యూత్ సభ్యులు మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. అంతకు ముందు స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు నివాళులు అర్పించారు. యువత డ్రగ్స్ కు అలవాటు పడకుండగా సన్మార్గంలో నడవాలని తెలిపారు.

## జీవితం గొప్ప వరం మళ్ళీ రాని అవకాశం

**- మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజ్ ఆచారి**




**కల్వకుర్తి జనవరి 12 (ప్రజా జ్యోతి) :**

జీవితం అనేది గొప్ప వరం దేవుడిచ్చిన పెద్ద అదృష్టం మళ్ళీ మళ్ళీ రాని అవకాశం ప్రాణాలు చాలా విలువైనవి కాబట్టి రోడ్డు ప్రయాణంలో హెల్మెట్ ధరించాలని జాతీయ మాజీ బీసీ కమిషన్ నెంబర్ తల్లోజ్ ఆచారి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ దగ్గర స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి పోలీసులకు పాత్రికేయులకు వాహనదారులకు ఉచిత హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ జాతీయ బీసీ కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి ఎస్సై మాధవరెడ్డి పాల్గొన్నారు అందరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రాణాలు కాపాడుకోవాలని కుటుంబ సభ్యులకు విషాదం మిగల్చవద్దని సూచించారు ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు దుర్గ ప్రసాద్, రాఘవేందర్ గౌడ్ ,శేఖర్ రెడ్డి, వివేకానంద,రవి గౌడ్ ,బాబీ దేవ్, గంగాధర్, పాత్రికేయులు పోలీసులు స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ అధ్యక్షులుగా గన్నోజు బాబిదేవ్

**కల్వకుర్తి, జనవరి 12( ప్రజా జ్యోతి) :**

కల్వకుర్తి పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన గన్నోజు శివకృష్ణ (బాబిదేవ్) నియమితు లయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా నాయకులు బిజెపి పార్టీ పదవులను ప్రకటించారు. భారతదేశంలోని ప్రధానమైన జాతీయ పార్టీ,అధికార పార్టీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ పై ప్రత్యేక దృష్టిపెట్టి యువరక్తానికి ప్రాధాన్యతనిస్తూ యువ నాయకులను నియమించింది. అందులో భాగంగా 35 - 45 ఏళ్ల వయసు మధ్య ఉన్న వారికి మాత్రమే ప్రధానమైన పదవులను ఇచ్చారు.అలాగే కల్వకుర్తి భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షునిగా గన్నోజు బాబిదేవ్ ని నియమించింది.త్వరలో కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికలు రాబోతు న్నందున ఎలాగైనా ఈసారి మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగర వేయాలని సీనియర్ నేత తల్లోజు ఆచారి అన్నారు.పట్టణ అధ్యక్ష పదవికి తీవ్రమైన పోటీ ఉండడంతో కుల సమీకరణలు అంచనా వేసి పార్టీని నమ్మి పట్టణంలో చురుకుగా పనిచేస్తున్న బాబీ దేవ్ ను నియమించారు. బిజెపి మాతృ సంస్థ అయినటువంటి ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్ గా ప్రయాణం మొదలుపెట్టి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ అయినటువంటి సక్షంలో జిల్లా కార్యదర్శిగా, కల్వకుర్తి మండల కోఆర్డినేటర్ గా పనిచేసిన అనుభవం ఉండడంతో బిజెపి పార్టీలో కల్వకుర్తి పట్టణ ఉపాధ్యక్షులు గా శక్తి కేంద్రం ఇన్చార్జిగా గత కొన్ని సంవత్స రాలు గా బాగా కష్టపడుతూ ఓటు బ్యాంకు లేని ఇందిరానగర్ కాలనీలో గత ఎమ్మెల్యే, ఎంపీ ఎలక్షన్లలో బిజెపికి లీడు తీసుకు రావడంలో ముఖ్య పాత్రపోషించి, ఒక ప్రముఖ పారిశ్రామిక వేత్తను రాజకీయం లోకి తీసు కొచ్చిన వ్యక్తిగా గుర్తింపు కలదు. కల్వకుర్తి పట్టణంలోని కొన్ని వార్డులపై



ప్రభావం చూపే వ్యక్తిగా అధిష్టానం గుర్తించి కీలక సమయంలో ముఖ్య మైన బాధ్యత అప్పగించినట్టుగా తెలుస్తుంది. రాబోయే స్థానిక ఎలక్షన్లలో బిజెపి గట్టి ప్రయత్నం చేస్తుందని మనం అనుకోవచ్చు. కల్వకుర్తి పట్టణ బిజెపి శాఖ అధ్యక్షుడిగా నాకు అవకాశం కల్పించిన పేదల పెన్నిధి తల్లోజు ఆచారి కి ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్ష పదవికి సహాయ సహకారాలు అందించిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుల కు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు.

## క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయి

**- ఝరాసంగం ఎస్ఐ నరేష్**

**జహీరాబాద్, జనవరి 12( ప్రజా జ్యోతి న్యూస్ )**

క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు పెంపొందుతా యని ఝరాసంగం ఎస్ఐ నరేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని ఝరాసంగంలో కమల్ పల్లి హనుమన్న పాటిల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ తన కుమారులు ఇశ్వర్ పాటిల్, విజయ్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంకు ముఖ్యఅతిథు లుగా హాజరై క్రీడాకారులకు విన్నర్ రన్నర్ ప్రైజ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసముతో పాటు శారీర దారుఢ్యం పెరుగుతుందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ లు సద్దాం, జావీద్, ఇసాం, కాజా మతిన్, లను అభి నందించారు. క్రికెట్ ఫైనల్ పోటీలో పట్లూరు తండా టీమ్ ఝరాసంగం టీమ్ ల మధ్య పోటీ హోరాహోరిగా సాగింది. ఫైనల్ గా ఝరాసంఘం టీం పై పట్లూరు టీం ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, ఝరాసంగం సర్పంచ్ ఫోరమ్ మాజీ అధ్యక్షులు జగదీశ్వర్,పట్టణ అధ్యక్షుడు ఏజాజ్ బాబా యువ నాయకులు షేక్ సోయల్ మాజీ



సర్పంచ్ లు కొల్లూర్ బసవరాజ్ పటేల్,ప్యాలవరం రాజ్ కుమార్ చిలమామిడి గోపికృష్ణ, ఈదులపల్లి బసవరాజ్ పాటిల్, భోజ నాయక్ తండా కిషన్ మాజీ ఉప సర్పంచ్ లు ఎంఏ అమిద్ మాణిక్ యాదవ్, శివశంకర్ నాయకులు చి ఎచ్ నాగన్న తీన్మార్ మల్లన్న టీం కన్వీనర్ బి. నర్సింలు పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సిములు నాయకులు గంగారాం నర్సిములు, ప్రవీణ్ పాటిల్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, (ప్రజా జ్యోతి):**

ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ మరియు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు సంజీవరెడ్డి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత కీర్తిని చాటిన వివేకానందుడు అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. బలహీనులతో సమాజ నిర్మాణం సాధ్యం కాదని అందరూ మానసిక శారీకా ఆరోగ్యవంతులై దేశ నిర్మాణంలో ముందు ఉండాలన్నారు. నేటి సమాజంలో యువత సామాజిక సేవలో ముందుండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులలో దేశభక్తి సమాజం పట్ల బాధ్యతను నేర్పాలన్నారు. అందుకోసమే తామందరం 2006లో లైన్స్ క్లబ్ ను స్థాపించి అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా తపస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సన్మానించి 2005 సంవత్సరం నూతన డైరీ అందజేశారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో గణితంలో నైపుణ ప్రదర్శించి



ఉత్తమ బహుమతిని సాధించిన వినయ్ కుమార్ ని ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్ ఆచార్య, రాజ్ కుమార్, జైపాల్ రెడ్డి, రమేష్ ,చంద్రకాంత్, డాక్టర్ రాజయ్య , జగదీష్ ,రతన్ సింగ్, సుదర్శన్,చంద్రశేఖర్, రామ కృష్ణ రెడ్డి, కిషన్, మచందర్, సతీష్, వివిధ యువ జన సంఘాల వాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల భర్తీకి కృషి చేస్తాం, ఎంపీ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, (ప్రజా జ్యోతి):

ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని జుజాల్ పూర్ గ్రామంలోని ఇదారా ఇమ్దాదుల్ ఉలుమ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అధ్యాత్మిక మహాసభలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హాఫేజే ఖురాన్ పూర్తి చేసుకున్న 21 మంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2005లో ప్రారంభమైన జుజాల్ పూర్ మదర్సా 20 సంవత్సరాలు పూర్తి చేసుకొని సామరస్యంగా పిల్లలకు నాణ్యమైన విద్య, భోజనంతోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ట్రస్ట్ కు అభినందించారు. గుర్తింపు లేని వ ఇధారాలకు ప్రభుత్వం గుర్తింపునిచ్చి అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. ఖాళీ ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల పోస్టులు కూడా భర్తీ చేస్తామన్నారు. ఎంపీ నిధుల ద్వారా లైట్లు, ఎమ్మెల్యే నిధుల ద్వారా రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం



ట్రస్ట్ చైర్మన్ మౌలానా అబ్దుల్ ఖవి ఎంపీ, ఎమ్మెల్యేలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు వివేకానంద, హనుమాండ్లు, జుజాల్ పూర్ మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తాహెర్, మాజీ ఎంపీటీసీలు ముంతాజ్, పండరీ రెడ్డి, నాయకులు రహీం, ట్రస్ట్ బాధ్యులు అబ్దుల్ నాయీమ్, ముఫ్తి అనస్, ఖాయుమ్, నజీర్, సయీద్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపనకు శంకుస్థాపన



రేగోడ్:

స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని రేగోడు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణ సమీపంలో వివేకానందుని విగ్రహ నిర్మాణానికి స్థానిక మండల నాయకులు యువకులు మాజీ ప్రజాప్రతినిధుల సమక్షంలో శంకుస్థాపన చేశారు. అంతకుముందు స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆయన జీవనశైలి ఆయన ప్రవచనాలు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను దేశ గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తిగా అభివర్ణించారు. జయంతి సందర్భంగా స్థానిక మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు సుమారు 60 వేల రూపాయల వరకు విరాళాలు ప్రకటించారని వివేకానంద కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యులు ఔత్సాహికులకు చదరంగం పోటీలను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో హై స్కూల్ స్థలదాత శ్యామ్ రావు కులకర్ణి, ఎస్సై పోచయ్య, కో ఆప్షన్ చోటు మియా,పిసిసి మున్నూరు కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబరావ్ , మాజీ ఎంపిటిసి గొల్ల నర్సింలు, పిఆర్టియు మండల అధ్యక్షులు అంజిబాబు, బోయినీ ఈశ్వర్ ,ప్రభాకర్ నర్సింలు, సురేందర పూర్ణ చందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

- యువతను ప్రేరణ చేసిన మహోన్నత వ్యక్తి
- అధ్యక్షులు బిట్ల అశోక్

కొల్చారం (ప్రజాజ్యోతి )

పరాజయాలను పట్టించు కోకండి. అవి సర్వ సాధారణం. అవే జీవితానికి మెరుగులు దిద్దేవి. ఓటములే లేని జీవితం ఉంటుందా? లక్ష్యంపై ఉన్నంత శ్రద్ధాసక్తుల్ని లక్ష్యసాధనలో సైతం చూపించాలి. విజయ రహస్యమంతా ఇదే అని చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని సంఘమిత్ర యువజన సంఘం అధ్యక్షుడు బిట్ల అశోక్ అన్నారు. 162 వ స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వివేకానంద విగ్రహం వద్ద ఘనంగా జాతీయ ఉత్సవాలను నిర్వహించారు .ఇట్టి కార్యక్రమం లో సంఘమిత్ర అధ్యక్షులు బిట్ల అశోక్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఇచ్చిన సూక్తులపై మాట్లాడుతూ లేవండి మేల్కొండి గమ్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకండి, బలమే జీవనం బలహీనతే మరణం లాంటి సూక్తులతో యువతను ప్రేరణ గావించారు. లక్ష్యంపై ఉన్నంత శ్రద్ధ శక్తుల్ని లక్ష్యసాధనలో సైతం చూపించాలి విజయ రహస్యం అంతా ఇదే అని అలాగే సత్యాన్ని త్రికరణ శుద్ధిగా నమ్మిన మహోన్నత వ్యక్తి అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు కమ్మరి భాస్కర్,



కోశాధికారి వర్కల చంద్రశేఖర్, సంఘమిత్ర సభ్యులు,పాల్వంచ రాజేందర్,తమ్మలి సంతోష్ కుమార్,ముత్యం రఘు కుమార్, సార భూమేష్,డొంకెన మల్లేష్, కమ్మరి హరీష్ చారి, చౌరిగారి సాయికుమార్, భాస్కర్, సిరిమామిడి కావేశ్వరచారి, బొజ్జ సంపత్, తమ్మలి నవీన్, మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్ , మాజీ ఉప సర్పంచ్ చెన్నైయ, గ్రామ పెద్దలు రృగల వీరయ్య సర్, జూలకంటి సంగమేశ్వర్, చౌరిగారి రాములు, చౌరిగారి నాగభూషణం, గ్రామ ప్రజలు చత్రపతి యువజన సంఘ సభ్యులు యువకులు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## క్రికెట్ టోర్నీ విజేతకు ట్రోపి అందజేసిన ఎస్ఐ నరేష్



జహీరాబాద్, జనవరి 12( ప్రజా జ్యోతి న్యూస్)

శరీర దారుఢ్యతకు క్రీడాలు ఎంతో దోహదపడుతాయని స్థానిక ఎస్ఐ నరేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఝరాసంగం లో కంబాలపల్లి హనుమన్న పాటిల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాల్లో గెలుపు ఓటమిలు సహజమేనన్నారు. ఫైనల్ మ్యాచ్ లో ఝరాసంగం, పట్లూర్ తాండ జట్టులు తలపడగా 13 పరుగుల అధిక్యంతో పట్లూర్ తాండ క్రికెట్ జట్టు గెలుపొంది విన్నర్ ప్రైజ్ను దక్కించు కున్నారు.

# ప్రభుత్వ ఫలాలను ప్రతి ఇంటింటికి అందిస్తాం...

- పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి.
- మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత.

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 12:

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి తప్పకుండ అందజేస్తామని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి అన్నారు.ఆదివారం సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామారెడ్డితో కలిసి మండలంలోని పలు



గ్రామాలలోని లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరు అయిన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఇంటింటికి తిరిగి అందజేశారు.ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి, రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. సంక్రాంతి పండగ తర్వాత మరిన్ని హామీలు అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని,ప్రజల ముఖాలలో ఆనందాన్ని చూడడ మే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.అంతకు ముందు శివ్వంపేటలో రాజిరెడ్డి,సుహాసిని రెడ్డి,ఆంజనేయులు గౌడ్,కి నవీన్ గుప్త తన అనుచరులతో ఘనంగా స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఉమా లక్ష్మీ కాంతారావు, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, వారాల గణేష్,వంజరి గౌరీశంకర్,బానూరి నారగౌడ్, గడ్డమీది కృష్ణగౌడ్, చింతల లక్ష్మారెడ్డి,గడ్డం రాజు, భవన్నగారి శ్రీనివాస్, కమలయ్య వెంకటేష్, ఆచారి,ప్రభులింగం,మైనార్టీ నాయకులు షేక్ అలీ,ఒర్రె మహేష్,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలోడిప్యూటీ సీఎం ప్రత్యేక ప్రార్థనలు



నాగర్ కర్నూల్ జనవరి 12( ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పై గల హజరత్ బాలే షహీద్ రహమతుల్లా అలే దర్గాలో ఆదివారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయనతోపాటు ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల రాజేష్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్ లతో కలిసి ప్రత్యేక ఫాతిహాలు అందించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు హాబీబుర్ రెహమాన్ సారధ్యంలో ప్రత్యేక మర్ఫాతో ఘన స్వాగతం పలికారు. అనంతరం హబీబ్ తో పాటు ముస్లిం పెద్దలు శాలువాల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ నిజాం, ముస్లిం మైనారిటీ నాయకులు హబీబ్ ఖాన్, మహమ్మద్ సాదిక్ పాషా,షేఖ్ యాకూబ్ బావాజీర్, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ గౌస్, మొహమ్మద్ ఖాదర్, ఖాజా బాబా, మహమ్మద్ ఇంతియాజ్, దర్గా ముతవల్లి అయ్యాజ్ ఖాన్, జామా మస్జిద్ ఇమామ్ మొహమ్మద్ అబ్దుల్ హక్ లతోపాటు ముస్లిం మైనారిటీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రపప్పుతో వివేకానంద చిత్రాన్ని చిత్రించి

**- దేశభక్తిని చాటుకున్న: రామకోటి రామరాజు**

**- భారతీయ ఆధ్యాత్మికకు ప్రతీక స్వామి వివేకానంద**




రాయపోల్ జనవరి 12 ప్రజా జ్యోతి

వివేకానంద జయంతిని పురస్కరించుకుని వినూతన ఆలోచనతో ఎర్రపప్పు గింజలను ఉపయోగించి స్వామి వివేకానంద చిత్రాన్ని అత్య అద్బుతంగా చిత్రించి ఆదివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి అనంతరం ఘన నివాలు అర్పించారు సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ వివేకనందుడు ప్రపంచానికి హైందవ ధర్మాన్ని పరిచయం చెసిన మహొన్నతమైన దెదిప్తమైన వ్యక్తి అన్నారు. చావు బతుకులు ఎక్కడో లేవు ధైర్యంలోనే బతుకు ఉంది, భయంలోనే చావు ఉంది. అన్న ఆయన మాటలు మార్గదర్శకం అన్నారు.

# అట్టహాసంగా ఎంపీఎల్- 15 క్రికెట్ పోటీలు ప్రారంభం

జడ్చర్ల జనవరి 12 (ప్రజా జ్యోతి)

నియోజకవర్గంలోని మిడ్జిల్ మండల కేంద్రంలో బిఎస్ఎన్ఎల్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన మిడ్జిల్ ప్రీమియర్ లీగ్ 15 వ సీజన్ క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి ఈ పోటీలను బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ టి. జ్యోతి స్థానిక ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు మండల కేంద్రంలో గత 15 సంవత్సరాలుగా ప్రీమియర్ లీగ్ పేరిట క్రికెట్ పోటీలను నిర్వహించి గ్రామంలోని యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఒకే వేదికపై ఆటలు ఆడే విధంగా చేయడం శుభ పరిణామం అని ఇలాంటి క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు స్నేహభావం సమాజంలో తోటి వారి పట్ల ఉండాల్సిన పద్ధతులు గ్రామ సమస్యలు పరిష్కారాలు ఎన్నో విషయాలు యువతకు తెలియ వచ్చే అవకాశాలు ఉన్నాయని ఇలాంటి క్రీడా వేదిక్కులను ప్రతి ఒక్కరు పంచుకుని ప్రోత్సహించాలని ఆటల్లో గెలుపోటములను సమానంగా తీసుకొని ముందుకు వెళ్లాలని



వారు సూచించారు ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మాజీ ఎంపిటిసి ఎండి గౌస్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తిరుపతి మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు బాల్రెడ్డి నాయకులు జహంగీర్ రవీంద్ర భాస్కర్ గౌడ్ ఉస్మాన్, క్రికెట్ నిర్వాహకులు భాస్కర్ నిస్సార్ రాములు శాంతి కుమార్ మల్లేష్ ఇమ్రాన్ అవినాష్ పలువురు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# మోసాలకు మారుపేరు కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఇందిరమ్మ రాజ్యమంటూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం గుండాయిజమా**

**- రైతు భరోసా 15000 ఇస్తామనిమాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు భరోసా 15000 రూపాయలు ఇస్తామని ఇప్పుడు 12000 రూపాయలు ఇస్తామనడం సరైనది కాదు**

**- బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండల సీనియర్ నాయకులు వీర నగర్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి**

రాయపోల్ జనవరి 12 (ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో గుండాయిజమా అని బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండల సీనియర్ నాయకులు వీర నగర్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో బిఅర్ఎస్ పార్టీ ఉమ్మడి దౌల్తాబాద్ మండల సీనియర్ నాయకులు వీర నగర్ గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూయాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేసి ఫర్నిచర్ ను ధ్వంసం చేయడం సిగ్గు చేటు అని ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండారాజ్యం చెలాయిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు, కార్యకర్తల జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తామని ఆయన హెచ్చరించారు.తమ పార్టీ నాయకులు వేసిన ప్రశ్నలకు జవాబు చెప్పలేని కాంగ్రెస్ నాయకత్వం దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. సీఎం రేవంత్ మాటలతో దాడులు చేస్తుంటే ఆ పార్టీ నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. గత పది సంవత్స రాలలో తెలంగాణ ప్రభుత్వంలో కానీ ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆయన అన్నారు తెలంగాణ



ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు ఆత్మహత్యలు మళ్లీ మొదలైనా ముఖ్యమంత్రికి మనసు రావడం లేదా అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అత్మహత్యల పరంపర కొనసాగింద న్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అదే కొనసాగుతుందని మండిపడ్డారు.అధికారం చేతిలో ఉన్నదని గూండాగిరీ ప్రదర్శించడం సిగ్గు చేటు అని చెప్పారు.అధికారం ఎప్పుడు శాశ్వతం కాదని గెలుపు ఓటమి సహజం అని చెప్పారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. బి అర్ ఎస్ పార్టీ కార్యాలయాల పై దాడి చేయడం కాదుమీరు ఎలక్షన్ మందు ప్రకటించిన ఆరు గ్యారంటీ లు అమలు చేయడం పై దృష్టి పెట్టాలని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని పేర్కొన్నారు నిందితు లను వెంటనే అరెస్టు చేయాలని ఉప్పరి స్వామి డిమాండ్ చేశారు.

# సంస్కృతి సాంప్రదాయాల పండుగ సంక్రాంతి

సిద్దిపేట ప్రజాజ్యోతి :

తెలుగింటి సంస్కృతి, సాంప్రదాయాలకు సంక్రాంతి పండుగ నిదర్శనంగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు అన్నారు. సిద్ధిపేట అర్బన్ మండలం ఎన్సన్ పల్లి గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ నాగుల స్రవంతి ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వేసిన ముగ్గులను పరిశీలించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రోజున సాంప్రదాయబద్ధంగా గొబ్బెమ్మలతో ,రేగి పండ్లు, గరక గడ్డితో ముగ్గులను అమర్చుకొని వాటిలో గొబ్బెమ్మలను పెట్టి పండగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంటుందని అన్నారు. సంక్రాంతి పండుగకు ఆడపడుచులు నాలుగు రోజుల ముందు నుండే పెద్ద ఎత్తున ముగ్గులు వేస్తూ వాకిట్లో అందంగా తీర్చిదిద్దుతారని అన్నారు. ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.




అనంతరం గ్రామపంచాయతీ వద్ద భోగిమంటల కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ ఎల్లం, స్థానిక నాయకులు ప్రశాంత్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన ఎల్కల్ - మక్త మాసాన్ పల్లి రహదారి

- సంవత్సరాలు గడుస్తున్న మరమ్మత్తుకు నోచుకోలేదు
- గుంతల రోడ్డుతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది
- నెరవేరని నాయకుల హామీలు

రాయపోల్, జనవరి 12 ప్రజా జ్యోతి : ఎన్నికల్లో నాయకులు ఇచ్చిన హామీలు నీటి మూటలు గానే మిగులుతున్నాయి. ఎన్నికల్లో గెలిస్తే రోడ్డు మరమ్మతులు చేపడతామని హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు నెరవేరకపోవడంతో సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని బేగంపేట. ఎల్కల్ గ్రామాల మీదుగా మక్తమాసాన్ పల్లి వరకు నాలుగు కిలోమీటర్ల పొడవునా రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. అడుగడుగున గుంతలు. కంకర రోడ్డు ఉండడంతో రోడ్డుపై నడవాలంటే ప్రజలు గ్రామస్తులు నరకయాతన పడుతున్నారు. ఈ రోడ్డు మరమ్మత్తు చేపట్టాలని గతంలో ఎన్నోసార్లు అధికారులకు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఆర్టీసీ బస్సులు రావడంలేదని దీంతో ప్రైవేట్ వాహనాల ద్వారా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. రోడ్ల మరమ్మతుకు పెద్దపీట వేస్తున్నామని ప్రకటిస్తున్న ప్రభుత్వాలు తమ రోడ్డు మరమ్మత్తు ఎందుకు చేయడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో అన్ని పార్టీల నాయకులు హామీలు ఇచ్చినప్పటికీ రోడ్డు మరమ్మతుకు మోక్షం లభించడం లేదని ఎలుకంటి. బేగంపేట గ్రామస్తులు ప్రజాప్రతినిధులపై. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నాయకులు గ్రామాలకు వస్తే రోడ్డు గురించి నిలదీస్తామని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మేల్కొని గుంతలు కంకరమయంగా ఉన్న రోడ్డును





మరమ్మత్తు చేసేందుకు నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామ ప్రజల అభిప్రాయం రోడ్డు మరమ్మతు చేయకుంటే ఆందోళన చేపడుతాం.రవి ఎల్కల్ గ్రామం బేగంపేట.ఏల్కల్ గ్రామాల ప్రజలు మాక్తమాసాన్ పల్లి వరకు బిటి రోడ్డుపనులను వెంటనే మరమ్మతులు చేయాలని అన్నారు నిత్యం రోడ్డుపై వెళ్లాలంటే ప్రయాణికులు గ్రామస్తులు నరకయాత్న పడుకున్నారు. తమ ఇబ్బందులను ప్రభుత్వం తీర్చాలని. గతంలో ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన ఇంతవరకు రోడ్డు గురించి పట్టించుకునే వారు లేరని. కేవలం ఎన్నికల సమయంలోనే రోడ్డు వేయిస్తామని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత రోడ్డు మరమ్మతు గురించి పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు. అధికారులు అద్వానంగా ఉన్న ఎల్కల్ మక్తమాసన్ పల్లి వరకు గుంతలు గుంతలుగా ఉన్న రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని. లేనిపక్షంలో పక్షంలో నాయకులు అధికారులను గ్రామాల్లోకి వస్తే నిలదీస్తాం.

# చేర్యాల ప్రాంత ద్రోహులు కొమ్మూరి, ముత్తిరెడ్డి ల వ్యవహారాన్ని ఎండగట్టాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి

చేర్యాల ప్రజాజ్యోతి : జనగామ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలుగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి వీరిద్దరూ ఈ ప్రాంత ప్రజలను దోచుకోని, విలువైన భూములను ఆక్రమించి, దోచుకున్న ఆస్తులను కాపాడుకోవడం కోసం ఇద్దరూ ఒకటై జనగామ, చేర్యాల ప్రాంత ప్రజలను మోసగించాలని చూస్తున్న కొమ్మూరి ప్రతా ప్ రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిల వ్యవహారాన్ని ఎండగట్టాలని ఈ ఇద్దరిని గ్రామాల్లోకి రానివ్వకుండా తరిమికొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున చేర్యాల సిపిఎం కార్యాలయంలో కొంగరి వెంకట మావో అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు . ఈ




సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ శనివారం రోజున జనగామ బతుకమ్మ కుంట ప్రాంతంలో మార్నింగ్ వాక్ వంకతో కొమ్మూరి ప్రతాపరెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కలిసి తిరుగుతూ తిని, తాగి సమావేశం పెట్టుకొని చేర్యాల ప్రాంతంలో, జనగామ ప్రాంతంలో ఆక్రమించిన భూములను ఏ విధంగా కాజేయాలని మంతనాలు చేసుకున్న విషయం టీ వీ చానెల్ , సోషల్ మీడియా ద్వారా తేటతెల్ల మైనది వాస్తవం. దీనిపై జనగామ చేర్యాల ప్రాంత ప్రజలు స్పందించాల్సిన అవసరం ఉన్నదన్నారు. గతంలో చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన కూతురు తుల్జా భవాని రెడ్డి మరియు అతని అనుచరులు అక్రమంగా పట్టా చేసుకొని మత్తడి భూమిని ఆక్రమిస్తే దీన్ని వ్యతిరేకించి పోరాడిన 62 మందిపై ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అక్రమంగా కేసులు పెట్టించడం జరిగిందని, దీనిపై లోకాయుక్త లో కేసులు వేయడం జరిగిందని ఈ కేసులో ఉపసంహరణ కోసమై మరియు రెవెన్యూ డివిజన్ కోసం పోరాడుతున్న నాయకులపై, కార్యకర్తలపై కేసులు పెట్టించిన చేర్యాల ద్రోహి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తో కొమ్మూరి ప్రతాపరెడ్డి కలిసి తిరిగి తాగి మంతనాలు చేసిన వ్యవహారాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని వీరిద్దరూ లోపాయికారిగా ఎన్నికలకు ముందే మిలాఖత్ అయినందువల్లే గత ఎన్నికలలో కొమ్మూరి ప్రతాపరెడ్డిని ప్రజలు ఓడించారని అన్నారు. చేర్యాల ప్రాంతంలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కబ్జా చేసిన చెరువు మత్తడి స్థలాన్ని, కొమ్మూరు ప్రతాపరెడ్డి అన్యాక్రాంతం చేసిన చేర్యాల మున్సిపల్ పరిధిలోని 984 సర్వే నెంబరు కేపిఆర్ నగర్ వెంచర్లో మున్సిపాలిటీకి ప్రజల సౌకర్యార్థం అప్పజెప్పకుండా ఆక్రమించిన రెండెకరాల భూమిని చేర్యాల శివారు 1030 సర్వే నంబర్ లోని ఏడు ఎకరాల ఒక గుంట భూదాన్ భూములను కాజయాలని చూస్తున్నారని, మరియు చేర్యాల చిరకాల వాంఛ అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశాన్ని, చేర్యాల పాత నియోజకవర్గం సాధించుకునే అంశాన్ని ఈ తోడుదొంగలు ఇద్దరు కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే రకంగా వ్యవహరిస్తున్నారని విరిద్దరినీ గ్రామాల్లో తిరుగనివ్వకుండా ప్రజలు ఏకమై అడ్డుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల సిపిఎం మండల కార్యదర్శి బండ కింద అరుణ్ కుమార్, కొమరవెల్లి మండల కార్యదర్శి తాడూరు రవీందర్, చేర్యాల పట్టణ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, కాసెట్టి ఆంజనేయులు, తాడూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ ఫోను ను కనుగొన్న పోలీస్ సిబ్బంది

- పోగొట్టుకున్న ఫోను ను బాధితునికి అందజేసిన
- హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి




రాయపోల్ జనవరి 12 ప్రజా జ్యోతి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితుడికి అప్పగించడం జరిగిందని రాయపోల్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఆదివారం రాయపోల్ పోలీస్ స్టేషన్ లో బాధితుడికి మొబైల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంతూర్ గ్రామానికి చెందిన మన్నే కరుణాకర్ తన మొబైల్ ఫోన్ గత కొద్ది రోజుల క్రితం పోగొట్టుకున్నాడు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన www.ceir.gov.in అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్న గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన, వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి 14న బండ మల్లన్న జాతర

- దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్,ఎస్ఐ హరీష్ గౌడ్



ప్రజాజ్యోతి అక్బర్ పేట భూంపల్లి: వీరారెడ్డిపల్లి,జంగపల్లి గ్రామాల శివారులో గల బండ మల్లన్న జాతర ఈ నెల 14న మంగళవారం రోజున జాతర ఉత్సవాలు జరగనుంది కావున ఆదివారం దుబ్బాక సిఐ పాలెపు శ్రీనివాస్, అక్బర్ పేట భూంపల్లి ఎస్సై హరీష్ గౌడ్ తో కలిసి ఆలయ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. కావాల్సిన పోలీసు బలగాలు సిబ్బందితో పాటు ముగ్గురు ఎస్ఐ లతో పాటు ఏర్పాట్లు పూర్తి అయ్యిందని. జాతరలో దొంగలు, అపరిచితుల దృశ్య భద్రత పెంచాం. భక్తులకు ఎవరైనా అపరిచితులు అనుమానాలు కనిపిస్తే ప్రత్యేక హెల్ప్ డెస్క్, లేదా సంబంధిత పోలీసులకు, అవసరమైతే డయల్ 100 చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, బండ మల్లన్న ఆలయ కమిటీ పాల్గొన్నారు.

## మల్లన్న దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

-సింగరాల మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి





తొగుట జనవరి12( ప్రజా జ్యోతి):

సింగరాల మల్లన్న దయతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని కోరారు.. మండలంలోని జాప్తిలింగారెడ్డి పల్లి లో జరిగిన సింగరాల మల్లన్న జాతరలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. సంక్రాంతి రెండు రోజుల ముందు ఏటా ఇక్కడ జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తుందని, మల్లన్న జాతర కోసం వేలాది మంది భక్తులు తరలి రావడం జరుగుతుందన్నారు.. ఆలయాన్ని గొప్ప గా అభివృద్ధి చేశారని ఆయన మెచ్చుకున్నారు..ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా సిలువేరి రాంరెడ్డి. భూపాల్ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరు చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.. జాతర కు చుట్టు పక్కన గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి. మాజీ సర్పంచ్ చెరుకు విజయ రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి తిరుపతి నాయకులు మైపాల్ రెడ్డి వివిధ వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన

– పట్టణంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు




హుస్నాబాద్, జనవరి 12 (ప్రజా జ్యోతి):

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆదివారం హుస్నాబాద్ ఏఎస్ఐ మల్లేశం, సుధాకర్ సిబ్బందితో కలిసి పట్టణంలోని వాహనదారులకు, యువకులకు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.

# సింగరాల మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

తొగుట జనవరి12( ప్రజా జ్యోతి) :

సింగరాల మల్లన్న దయతో ప్రజలంతా పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు. మండలంలోని జాప్తిలింగారెడ్డి పల్లి లో జరిగిన సింగరాల మల్లన్న జాతరలో ఎమ్మెల్సీ డా: వంటేరు యాదవరెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య లతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి రెండు రోజుల ముందు ఏటా ఇక్కడ జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తుందని, మల్లన్న జాతర కోసం వేలాది మంది భక్తులు తరలి రావడం జరుగుతుందన్నారు.. ఆలయాన్ని గొప్ప గా అభివృద్ధి చేశారని ఆయన మెచ్చుకున్నారు..ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. జాతర సందర్భంగా శ్రీ రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం మండలంలోని చందాపూర్ లో అగ్నిప్రమాదం మూలంగా నష్టపోయిన నూనె మహేష్ కుటుంబాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. అగ్ని ప్రమాదం జరిగిన స్థలం ను ఆయన పరిశీలించారు. ప్రమాదంలో ఆస్తి నష్టం జరగడంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. తనవంతు గా మహేష్ కు ఆర్థిక సహాయం అందించారు.. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తొగుట మండలం లోని ఎల్లారెడ్డి పేట లోని పెద్ద



గుట్ట లోని షాధుల్లా బాబా దర్గ వద్ద జరిగిన ఉర్సు ఉత్సవాల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు..ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలు, జాతీయ సమైక్యతకు ప్రతికగా నిలిచి, కులమతాలకు అతీతంగా జరుగుతాయన్నారు. గజ్వేల్ లోని అజాద్ డిపెన్స్ అకాడమీ క్యాలెండర్ లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు..కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, , మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి నాయకులు , సుతారి రమేష్, ఎం చంద్రారెడ్డి, కంది రాంరెడ్డి, చెరుకు లక్ష్మారెడ్డి, సంధారం వెంకట్ గౌడ్, బోయిని శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి,భాస్కర్ గౌడ్, నరేందర్ గౌడ్, నంట పరమేశ్వర్ రెడ్డి, సుభాష్ గౌడ్, నర్సట్టి మల్లేశం, అభిద్ హుస్సేన్, ప్రభాకర్ రెడ్డి, కర్ణాకర్, పిట్ల వెంకటేష్, మంగ యాదగిరి, దుబ్బాక కనకయ్య, జహంగీర్, ఎల్లగౌడ్, భాస్కర్, అన్వర్, రజాక్, షాన్ మియా, సల్మాన్, లాలూ, పెంటూ, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు గోస పడుతుంతే నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

– నీళ్లిచ్చి పంటలు కాపాడాలి

– లింగాపూర్ కాలువను పరిశీలించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

తొగుట జనవరి12 (ప్రజా జ్యోతి) :

మల్లన్న సాగర్ లో నిండా నీళ్లు ఉన్నాయని, నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని దుబ్బాక ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తొగుట మండలంలోని లింగాపూర్ లో ప్రాజెక్టు కాలువను రైతులతో కలిసి పరిశీలించారు..ఈ కాలువ ద్వారా లింగాపూర్, ఎల్ బంజేరుపల్లి, వెంకట్రావు పేట, చెప్యాల, దొమ్మాట, సూరంపల్లి తదితర గ్రామాల రైతులకు మేలు జరుగుతుందన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం వొచ్చి ఏడాది దాటినా కొత్త కాలువలు దేవుడెరుగు, పాత కాలువలు పూడిక కూడా తీయడం లేదన్నారు.. తమ ప్రభుత్వ హాయాంలో ప్రాజెక్ట్ ల ద్వారా చెరువు, కుంటలు, వాగులోకి నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు ఆందోళన కు గురవుతున్నారన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి నీటిని విడుదల చేసి ఆదుకోవాలన్నారు..రైతు బంధు రెండు పంటలు కాదు మూడు పంటలకు ఇవ్వాలన్న రేవంత్ రెడ్డి సర్కార్ నేడు రెండు పంటలకు కూడా ఇవ్వడం లేదన్నారు.. రైతు భరోసా ఇవ్వకున్నా కెసిఆర్ ఇచ్చిన రైతు బంధు కూడా బంద్ చేశాడని విమర్శించారు. కెసిఆర్ హయాంలో మల్లన్న సాగర్ నిర్మించుకుంటే



కాంగ్రెస్ ప్రభుత్వం కాలువలు నిర్మించి రైతుల పొలాలకు నీళ్లు ఇవ్వాలని ఏడాది కాలంగా కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.. వెంటనే కాలువలు పూర్తి చేసి దుబ్బాక నియోజకవర్గ రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని కోరారు..అనంతరం వరి నాట్లు వేస్తున్న మహిళలతో మాట్లాడారు. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి, నాయకులు సుతారి రమేష్, కంది రాంరెడ్డి,ఎం చంద్రారెడ్డి, చెరుకు లక్ష్మారెడ్డి, తగరం అశోక్, సుభాష్ గౌడ్, సంధారం వెంకట్ గౌడ్, బోయిని శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి,భాస్కర్ గౌడ్, నరేందర్ గౌడ్, అభిద్ హుస్సేన్, ప్రభాకర్ రెడ్డి, కర్ణాకర్, పిట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

హుస్నాబాద్, జనవరి 12 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో ఆదివారం బాలవికాస సంస్థ ఆధ్వర్యం లో హనుమ కొండ లక్ష్మి నరసింహ హాస్పిటల్ డాక్టర్ సంధ్యారాణి నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక చందు తోపాటు హాస్పిటల్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**హుస్నాబాద్, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

అభినవ ఇందిరమ్మ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు అక్కన్నపేటలో మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, కట్కూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ ముకుంద రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కరెంత్తు రవి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చొక్కం గణేష్, హుస్నాబాద్ అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మంద పరుశురామ్, బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ చింతల బాలరాజ్, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ బెజ్జంకి సారయ్య, మైనారిటీ సెల్ మండల ప్రెసిడెంట్ అక్కన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు బందారం రాజయ్య, కాశ బోయిన రవి, హనుమండ్ల రాజిరెడ్డి, గుడాల నాగులు, మాజీ సర్పంచ్ కాశీబోయిన ఎల్లయ్య,



గంగారపు అనిల్, బందారం శ్రీనివాస్, మోహన్ నాయక్, అర్జున్ నాయక్, చంద్రు నాయక్, కొలిపాక అశోక్, బండి శీను, కోల లక్ష్మారెడ్డి, బండి రాజు, పొడిశెట్టి వెంకటయ్య, జాగిరి దేవేందర్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రతిపక్ష పార్టీ కార్యాలయంపై దాడులు చేయడమా..

- బిఆర్ఎస్ ను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోంది
- భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి పిరికిపందల చర్య
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

ఇందిరమ్మ రాజ్యం తెచ్చామంటూ నీతులు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీల కార్యాలయాల పైన దాడులకు తెగబడటం హేయమైన చర్య అని యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పైన కాంగ్రెస్ గుండాలు దాడిని పిరిగిపందల చర్యగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఒక ప్రకటనలో అభివర్ణించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందని మండిపడ్డారు. ఇందిర రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండా రాజ్యం చలాయిస్తున్నారని దుయ్య బట్టారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక యూత్ కాంగ్రెస్ నాయకులను పంపి దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఎన్నుకున్న ప్రజల తోపాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాల పైన దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం నేడు అరాచకాలకు చిరునామాగా మారిందని, దాడులు, గుండాగిరి తమ మార్కు పాలన అని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించు కుంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.



వెంటనే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలతో పాటు, వారి వెనుక ఉన్న నలగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పాలన చేతకాక మీ అసమర్ధతను ప్రశ్నిస్తే దాడులకు తెగబడతారా అని ప్రశ్నించారు. ఎన్ని దాడులు చేసినా కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిక్కచ్చిగా ప్రశ్నిస్తామని, ప్రజల్ని చైతన్యవంతులను చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనను అంత మొందించి గద్దె దించే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని హెచ్చరించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామ కృష్ణారెడ్డిల అరెస్టులను తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులతో ప్రతి పక్ష పార్టీల గొంతును నొక్కలేరని విమర్శించారు.

# రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, జనవరి 12 (ప్రజా జ్యోతి):**



రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రజలకు భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండగ సందర్భంగా వేసే భోగి మంటలు అందరి జీవితాల్లో భోగ భాగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. మకర రాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమని ప్రజల జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సంస్కృతి సాంప్రదాయాలు పరిమళించే ఈ సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలతో ప్రతి ఇంటా పండగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని సూచించారు. పండగ పూట పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందని గుర్తు చేశారు. ప్రతి రైతు కుటుంబం ఆనందంగా గడుపుతున్నారని రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి, సన్న వడ్ల కి 500 బోనస్,రైతు భరోసా 12 వేలకు పెంచడం, ఇందిరమ్మ ఆత్మీయ కానుక ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీలకు 12 వేల ఆర్థిక సహాయం, కొత్త రేషన్ కార్డులు, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ఈ పండగ సందర్భంగా ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా ఉంటాయని పేర్కొన్నారు.

## ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కూల్ ఫుట్బాల్ టోర్నమెంట్ ప్రారంభం



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

సిద్దిపేట ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కూల్ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రమేష్, జాతీయ స్థాయి ఫుట్బాల్ క్రీడాకారుడు తమంగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి ఫుట్బాల్ కోచ్ అక్బర్ నవాబ్ క్రీడాకారులను పరిచయం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఫుట్బాల్ ఆట కు క్రేజ్ ఉందని అన్నారు. పిల్లలను ఫుట్బాల్ ఆడడం ప్రోత్సహం ఇస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గత ఎనిమిదేళ్లుగా ఒక సంకల్పంతో ఫుట్బాల్ గ్రౌండ్ లో పిల్లలకు కోచింగ్ ఇస్తున్నామని సిద్దిపేట నుండి 4 ఫుట్బాల్ క్రీడాకారులు జాతీయ స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ లోఅలాగే నలుగురు మహిళా ఫుట్బాల్ క్రీడాకారులు కూడా జాతీయ స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ లో అవకాశం లభించిందన్నారు. భవిష్యత్తు లోసిద్దిపేట నుండి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయి ఫుట్బాల్ టీం లో అదే విధంగా ప్రయత్నం చేస్తామని సిద్దిపేట ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యాదర్శి, కోచ్ అక్బర్ నవాబ్ తెలిపారు. కార్యక్రమంలో ఫుట్బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు హరిశ్, జాయింట్ సెక్రటరీ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలపై వాహనదారులకు అవగాహన







**హుస్నాబాద్, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, అక్కన్నపేట ఎస్ఐ విజయ్ భాస్కర్ అంతకపేట గ్రామ ప్రజలకు, యువకులకు, ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



చేర్యాల ప్రజాజ్యోతి :

పట్టణంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ సందర్భంగా వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు చేర్యాల సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని స్వామి వివేకానందుని స్ఫూర్తిని యువత ముందుకు సాగాలని కోరారు వివాహకనందుని జీవితం యువతకు ఆదర్శమని లక్ష్యసాధన తో ముందుకు సాగాలని అన్నారు చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు వివేకానంద సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారులకు వాటర్ బాటిళ్లు, పలకలు,మిఠాయిలు పంచిపెట్టారు ఆసుపత్రిలో రోగులకు కూడా పాలు పండ్లు పంపిణీ చేశారు.

## రిటైర్డ్ జవాన్ లు ఉన్నత సమాజం కోసం పాటుపడాలి



సిద్దిపేట ప్రజాజ్యోతి :

రిటైర్డ్ జవాన్‌లు ఉన్నతమైన సమాజం కోసం పాటుపడాలని బీఆర్ అంబేడ్కర్ సెక్రటేరియట్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు గిరి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ లో ఉద్యోగాలు సాధించి సమాజ సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, చంద్రం, జోజి పాల్గొన్నారు.

## గోదా రంగనాయక స్వామి కళ్యాణం



సిద్దిపేట ప్రజాజ్యోతి :

పట్టణంలోని పాత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు తోటరాజు, స్రవంతి సహకారంతో సమితి, మహిళా గోష్టి ఆధ్వర్యంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసి నట్లు కమిటీ సభ్యులు తెలిపారు

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ పుట్టిన రోజు వేడుకలు

హుస్నాబాద్, జనవరి 12 (ప్రజా జ్యోతి):

అభినవ ఇందిరమ్మ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గత ఎన్నికలలో భాగంగా ప్రియాంక గాంధీ హుస్నాబాద్ సభకు వచ్చినప్పుడు ఇచ్చిన హామీ మేరకు మెడికల్ కళాశాల ఏర్పాటుకు కార్యచరణ రూపొందించడం తోపాటు అవసరమైన భూమిని పరిశీలించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద జీవితంను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ లింగమూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ అక్క శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ చిత్తారి పద్మ రవీందర్, డైరెక్టర్లు బొంగోని



శ్రీనివాస్ గౌడ్ , బాలయ్య, ,ఎండి హసన్ , వెన్న రాజు , పెరుమాండ్ల నర్సాగౌడ్, కాశవేణి రమేష్, సాగర్, విశ్వతేజ, సత్యం, కౌన్సిలర్ భూక్య సరోజన, దండి లక్ష్మి, గడిపి రమ, బోనగిరి రజిత, కమలమ్మ, నాయిని రజిత, స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాసారం గ్రామంలో ముగ్గుల పోటీలు

రాయపోల్ జనవరి 12 ప్రజా జ్యోతి.

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు క్యాసారంలో కాంగ్రెస్ యువనేత కప్ప భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసిన పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, గజ్వేల్ సిఐ సైదా, పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాసారం గ్రామంలో సుమారు 60 మందికి పైగా కప్ప భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో తిలకించడం చాలా అదృష్టంగా భావిస్తూ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన కప్ప భాస్కర్ కి ధన్యవాదాలు తెలిపారు. ముగ్గుల పోటీలో భాగంగా మొదటి బహుమతి కప్ప అనూష, రెండవ బహుమతి పంజలా కీర్తన, మూడవ బహుమతి పంజలా మమతలకు బహుమతులు అందజేయడం చాలా సంతోషం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మునగారి రాజు, మండల అధ్యక్షులు మల్లా రెడ్డి, కపర భాను ప్రకాష్ రావు, రాజశేఖర్ రెడ్డి, సమీర్,



కృపనందం, ప్రేమ్ కుమార్, సైయ్యద్ బాబా, మామిడి కృష్ణ, కర్ణాకర్, అభిషేక్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, ధార అశోక్, కొండల్ రెడ్డి, మల్లేష్ గౌడ్, కొండల్ గౌడ్, చంద్రశేఖర్, దండు స్వామి, కప్ప మహేష్, చాకలి మహేష్, సుధాకర్ రెడ్డి, కప్ప యాదగిరి, కప్ప శంకర్, ఎరుకల ఆంజనేయులు, గ్రామ పెద్దలు తదితరులు పాలొగొన్నారు.

# సిద్దిపేటను అన్నింటిలో ఆదర్శంగా నిలుపుకున్నాం

- మన సంస్కృతి సాంప్రదాయాలను మన పిల్లలకు తెలియజేయాలి
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ప్రజాజ్యోతి :

పట్టణం లోని నాలుగో వార్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆదివారం కౌన్సిలర్ కొండం కవిత సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలని గౌరవించే విధంగా నేటి తరానికి అందించే ఇలాంటి పండగలను ఇలా జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందన్నారు. కౌన్సిలర్ కొండం కవిత సంపత్ రెడ్డి ముగ్గుల పోటీ పెట్టడం అభినందనియం. అన్నారు మనము ఎంత ఎత్తుకు ఎదిగిన మనకు కన్న తల్లిదండ్రులను మర్చిపోవద్దు. గురువులను మర్చిపోవద్దు. పుట్టిన ఊరును మర్చిపోవద్దు. మన సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోవద్దు. బతుకమ్మ పండుగ మహిళలు గొప్పగా ఆడుకొనే రంగు రంగుల పుష్పాలతో పేర్చే బతుకమ్మ తెలంగాణకే గర్వకారణం అదేవిధంగా బోనాలు సంక్రాంతి అంటే గొబ్బెమ్మలు ముగ్గులు, రంగురంగుల ముగ్గులు ఇవన్నీ మన సంస్కృతి అంటే భారతీయ సంస్కృతి మనము ఇవ్వాళ పిల్లలు వేరే దేశాల్లో చదువుకుంటున్నారు. అమెరికా, లండన్ పోతున్నారు ఎంత దూరం వెళ్లిన మన వాళ్ళు మాత్రం మన సంస్కృతిని మర్చిపోతలేరు అమెరికాలో కూడా బతుకమ్మ ఆడుకుంటారు... ఆడపిల్లలే సృష్టికి నాంది ఆడపిల్లను గౌరవించాలని ఎంతో అద్భుతం గా ముగ్గు వేశారు, ఇంకా కొంతమంది రైతు గురించి అద్భుతంగా రాశారు దేశానికి అన్నం పెట్టే రైతు



గొప్పవాడు రైతును పోలీసులు వైద్యాన్ని వైద్యులం ఈ ముగ్గురిని కూడా మనం గౌరవించాలి అని ఇంకొక ముగ్గులో వేశారని అభినందించారు.. మన ప్రాణాన్ని కాపాడే వాళ్ళు పోలీసులు... ప్రాణం పోసేవారు అంటే పునర్జన్మను అందించే వాళ్ల వైద్యులు... పొద్దున్నేస్తే నోట్లో ఐదేళ్ల పెడుతున్నామంటే అన్నం తింటున్నమంటే అది రైతు ఆరుగాలని కష్టపడి పంట పండిస్తే మనం అన్నం తింటామని రైతు గురించి వెయడం అద్భుతం గా ఉందన్నారు... అలాంటి రైతును పోలీసులను డాక్టర్లను మర్చిపోవద్దు అని ఒక చక్కగా ముగ్గులు వేసి చైతన్యం తెచ్చిన ఆడపడుచులను అభినందించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిన తీరును మహాలక్ష్మి ఏమైంది రేవంత్ రెడ్డి అని, మరి మహిళలకు 2500 మహాలక్ష్మి ఎప్పుడు ప్రారంభమైతుంది అని కొంతమంది ముగ్గు వెయడం ప్రభుత్వం పై ముగ్గుల ద్వారా తెలియజేయడం సంతోషం వ్యక్తం చేశారు. మహిళలలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తా అన్న హామీలు అమలు చేయాలనీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కడవెరుగు మంజుల రాజనర్స్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచింది

**– మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులను ముంచిం దన్నారు. రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ ఇచ్చిన ఈ ఒక్క హామీనైనా నిలబెట్టుకున్నారా అని నిలదీశారు. దీనిపై బహిరంగ చర్చకు తాను సిద్దమని సవాలు విసిరారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఒక్క పంటకు కూడా సరిగా ఇవ్వడం లేదని అన్నారు. 15 వేల రూపాయలు ఇస్తానని 9 వేల రూపాయలు ఎగ్గొట్టి, 6 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఉపాధిలో 90 లక్షల మందికి ఎగ్గొట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉంటే కేవలం పది లక్షల మందికి మాత్రమే అంటున్నారని తెలిపారు. ఒక ఎకరం భూమి ఉన్న వారిని కూడా రైతుల గుర్తించి రైతు భరోసా ఇవ్వాలి. అన్నారు. అసెంబ్లీ లో చెప్పిన మాటలు కూడా తప్పుతున్నారు. అన్నారు పది పంటలకు బీమా అని చెప్పి ఒక్క పంటకే ఇచ్చారు. అని తెలిపారు



ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ రెడ్డి హింసా రాజకీయాలు చేస్తున్నారు. అన్నారు సంక్షేమంలో విఫలమైన రేవంత్ రెడ్డి హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు. అన్నారు రేవంత్ రెడ్డి బుకాయింపులకు మాని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముగ్గుల పోటీలు



**చేర్యాల ప్రజాజ్యోతి :**

పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్ లో ఆదివారం పట్టణ ఆర్యవైశ్య యువజన విభాగం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, కోశాధికారి తేరాల శ్రీనివాస్, కార్యదర్శి ఉప్పల నాగరాజు, మహిళా విభాగపు అధ్యక్షురాలు తోట పద్మ ,కార్యదర్శి బూసెట్టి శోభారాణి, యువజన విభాగపు అధ్యక్షుడు ఓరుగంటి శ్రీకాంత్, కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ ,పిన్న హరి, కందుకూరి అభినవ్ జాయింట్ చందు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు

# తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలి

**-పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ ఉపాధ్యాయుల సూచన**

**-ఘనంగా అందోలు జడ్పీఎచ్ఎస్ 2002-03 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ కలయిక**

**అందోలు, జనవరి12 (ప్రజాజ్యోతి):**

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఎస్ఎస్.సి 2002-03 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో అందోలు పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం సంగుపేట లక్ష్మీ దేవి ఫంక్షన్ హాలులో ఆదివారం అందోలు జడ్పీఎచ్ఎస్ 2002-03 లో పదవతరగతి చదివిన బ్యాచ్ పూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు విద్యార్థులుగా ఉన్నప్పటి జ్ఞాపకాలను, పాఠశాలతో తమకు ఉన్న అనుబంధాన్ని, హ్యాపీ డేస్ ను ఉపాధ్యాయుల ఎదుట నెమరు వేసుకొని పాఠశాల బాల్యదశ మధురానుభూతులలో తేలియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ పాఠశాలతో తమకు గల బంధాన్ని గుర్తుచేస్తూ మరో మారు మిమ్ములందరినీ కలవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈసందర్భంగా మీమీ పిల్లల్ని చక్కటి మార్గంలో విద్యావంతులను చేయాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ముఖ్యంగా మొబైల్స్ ను దూరంగా ఉంచి, ఇప్పటి నుండే ఉత్తమ అలవాట్లను అలవర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్ చంద్ర శేఖర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాపయ్య, మచ్చేందర్, లక్ష్మన్, హరికృష్ణ, సూర్య ప్రకాష్, ఆర్గనైజర్స్



రవీందర్, శ్రీనివాస్, కృష్ణ, సందీప్, నాగార్జున, సందీప్, సత్యనారాయణ, ఎస్ఎస్ సి 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

**స్కూల్ లో సరస్వతి విగ్రహ ఏర్పాటుకు కృషి..**

అందోల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సరస్వతి విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామని విద్యార్థులంతా ఉపాధ్యాయుల సమక్షంలో తొలి తీర్మానం చేశారు. పాఠశాలను చదువుల గుడి వంటి బడిలో సరస్వతీ మాత విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పాఠశాలలో మంచి వాతావరణం ఉంటుందని, ఆ చదువులతల్లి కటాక్షం బడిలో చదివే అందరు విద్యార్థులపై ఉండాలనే సంకల్పంతో తాము ఈ నిర్ణయం తీసుకున్నామని వీలైనంత త్వరగా తమ నిర్ణయాన్ని ఆచరణలో పెడతామని అన్నారు. 2002-03 బ్యాచ్ విద్యార్థుల గుర్తుగా అందోలు స్కూల్ లో సరస్వతి విగ్రహ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# వివాహ విందు కు హాజరైన స్పీకర్ ప్రసాద్ కుమార్



**మోమిన్ పేట జనవరి 12 (ప్రజా జ్యోతి)**

మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వారాల సిరాజుద్దీన్ తమ్ముడి వివాహ విందు వేడుకకు ఆదివారం నాడు తెలంగాణ శాసనసభా పతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. అలాగే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రఘుపతి రెడ్డి, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, మోమిన్ పేట్ మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వారాల సిరాజుద్దిన్, సురేందర్, సుభాష్ యాదవ్, రవి, మానేయ మహంత్ స్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన శివశంకర్

**అందోలు, జనవరి12 (ప్రజాజ్యోతి):**



జోగిపేట పట్టణ 12 వార్డు కు చెందిన బీజేపీ కార్యకర్త నర్ర రాజశేఖర్ (32) అకాల మరణం పట్ల విచారణ వ్యక్తం చేస్తూ అంత్యక్రియలకు జోగిపేట బిజెపి పార్టీ అధ్యక్షులు రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారు. జోగిపేట పట్టణ అధ్యక్షులు గోపనపల్లి శివశంకర్, బిజేపీ నాయకులు వెంకటేశం, హరీష్ తదితరుల తో కలిసి రాజశేఖర్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నర్ర రాజశేఖర్ పార్టీలో ఆక్టివ్ గా ఉంటూ పార్టీ కార్యక్రమాలన్నింటిలో పాల్గొనే వాడని, అందరితో కలుపుగోలుగా ఉంటూ మంచి స్వభావం కలిగిన రాజశేఖర్ ఈరోజు మన మధ్య లేకపోవడం బాధాకరమని కుటుంబసభ్యులను సాంత్వనపరిచే ప్రయత్నం చేసారు.

# వివేకానందునికి ఘనంగా నివాళులు....

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 12 :**

మండల వ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగినది. మండలంలోని దొంతి గ్రామంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశ కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుని అడుగుజాడలలో యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, ఉమాలక్ష్మీకాంతారావు, మాజీ సర్పంచ్ పణిశశాంక్ శర్మ, ఆముద యాదగిరి, భవన్నగారి శ్రీనివాస్, వారాల గణేష్, నారాగౌడ్, వంజరి గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సందర్భంగా ఆడపడుచులకు ముగ్గుల పోటీలు,,,



**శివ్వంపేట (ప్రజాజ్యోతి జనవరి 12:**

శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహు మతులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ వారి మిత్రబృందం,మొదటి బహుమతి సంద్ర రాములు కూతురు మానస కు కుట్టు మిషను,రెండవ బహుమతి బుర్ర శ్రీవాణి కి మిక్సీ,మూడవ బహుమతి జనుముల గణేష్ కూతురు జాను కి రైస్ కుక్కర్, నాలుగో బహుమతిగా రెడ్డిపల్లి లక్ష్మి కి హాట్ బాక్స్,అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి,సీనియర్ నాయకులు బొమ్మిడాల ప్రభు,సంద్ర లక్ష్మయ్య,బెస్త కృష్ణయ్య,బండారి నగేష్, బెస్తా ముత్యాలు, గుర్రాల బాలేష్,పిల్లి మధుగారు,కర్ణాకర్ రెడ్డి, బొమ్మిడాల శంకర్, పెద్దపులి సతీష్, బాసంపల్లి నరసింహులు, గాండ్ల ఆంజనేయులు, అరవింద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ యువకులు గ్రామ ఆడపడుచులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా భ్రమరాంబ,మల్లికార్జున స్వామి ఆలయ ఉత్సవాలు

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)**



మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి 11వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గ్రామ పురోహితులు హరిప్రసాద్ శర్మ,స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ ధర్మకర్తలు వాళ్లస్ రాధ మల్లేష్ గౌడ్ భ్రమరాంబ మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అతివృష్టి అనావృష్టి నివారించబడి పంటలు బాగా పండి రైతాంగం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో జాతర మహోత్సవం పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారికి అభిషేకం, గండ దీపాలు, బోనాల ఊరేగింపు నిర్వహించారు.

## మాజీ ఎంపీ మందా జగన్నాథం కన్నుమూత

**నాగర్ కర్నూల్ జనవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



నాగర్ కర్నూల్ జిల్లా మాజీ ఎంపీ మంద జగన్నాథం కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న శ్రేయోభి లాషులు నాయకులు దిగ్భ్రాంతికి లోనై, హుటాహుటిన నిమ్స్ ఆసుపత్రికి తరలి వెళ్లారు. విషయం తెలుసుకున్న బిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం ఎం గౌడ్ సంతాపం ప్రకటించారు. ఆయన మృతి ఈ ప్రాంత అభివృద్ధికి తీరనిలోటని ఆయన అన్నారు.

# వివేకానందుడి ఆశయాలకు అనుగునంగా యువత నడుచుకోవాలి

**- జయంతి వేదుకల సందర్భంగా బారీ ర్యాలీ**

**అందోలు, జనవరి12 (ప్రజాజ్యోతి):**



స్వామీ వివేకానందుడి ఆశయాలకు అనుగునంగా యువత నడుచుకుంటూ వివేకానందుడు సూచించిన సన్మార్గాన్ని అలవరచుకోవాలని, తద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలవాలని గ్రామ పెద్దలు యువకులనుద్దేశించి ప్రసంగించారు. ఆదివారం స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా అందోలు మండలం రాంసాన్ పల్లిలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన చిత్రపటానికి జయజయ నినాదాల మధ్య పూలమాలలు వేసి, స్వామీ వివేకానందుడి పట్ల తమ గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు యువకులనుద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానందుడు దేశానికి ఎంతో సేవ చేశాడని, ఆయన జీవించి ఉన్న కాలం తక్కువే అయినా ఆయనను నేటికీ మనం స్మరించుకుంటున్నామంటే వారు చూపిన మార్గం దేశ అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడిందని అన్నారు. అలాంటి ఉత్తమ లక్షణాలు కలిగిన నాయకుని మనం స్మరించుకోవడం వారి ఆలోచనలకు ఆశయాలకు అనుగుణంగా మన భవిష్యత్ కార్యాచరణ ఉండాలని తద్వారా మన వంతు గా దేశ సేవలో పాల్గొని తరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు హనుమంతు, శివకుమార్, ప్రదీప్ రెడ్డి, పృథ్విసాగర్ రెడ్డి, శివచందర్, శివశంకర్, అకిల్, వెంకట్, వెంకటేశం సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపురం రంగనాయక ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

**- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**

**- రంగనాథ స్వామిని దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి**

**నాగర్ కర్నూల్, జనవరి 12 ప్రజా జ్యోతి**



పురాతన ఆలయాలను పరిరక్షించి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా పరిధిలోని శ్రీ పురం గ్రామంలోని 500 ఎండ్ల చరిత్ర కలిగిన శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రి జూపల్లి కృష్ణారావులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ 500 ఏండ్ల చరిత్ర కలిగిన ఆలయం శిథిలావస్థ నుంచి అభివృద్ధి పథంలోకి వెళుతుండడం అభినందించదగ్గ విషయమని,ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా సహకార అందిస్తామని ప్రభుత్వం ప్రవేశపెట్టిన టూరిజం పాలసీలో భాగంగా శ్రీ రంగనాయక స్వామి ఆలయం వద్ద మౌలిక సదుపాయాలు కల్పించి పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ శ్రీ రంగనాయక స్వామి ఆలయ వైభవాన్ని మరింత మందికి తెలిపేలా తమ శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని ఆలయంలో సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు సహకరిస్తానని,పెళ్లిళ్ల కోసం ఆలయం వద్ద కళ్యాణ మంటపం నిర్మించాలని భక్తులు కోరగా ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి,ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ మంద జగన్నాథం మృతి

**- జగన్నాథం మృతి పట్ల ఉమ్మడి జిల్లా ప్రజలకు తీరని లోటు**

**- రాజకీయాల్లో మంద జగన్నాథం ఒక లెజెండ్**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 12:**



నాగర్ కర్నూలు పార్లమెంట్ సెగ్మెంట్ మాజీ ఎంపీ మంద జగన్నాథం తాజాగా తిరిగిరాని లోకాలకు వెళ్లారు. ఇటీవలే ఆయన ఆరోగ్యం సీరియస్ గా ఉండటంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో కొనిరోజులుగా చికిత్స పొందుతూ జనవరి 12-1-2025 రోజున రాత్రి 9:15 ని " లకు ఆయన మరణించారు.1951 మే 22 న పాలమూరు జిల్లా ఇటిక్యాల మండలం కొండేరూ గ్రామంలో జన్మించిన జగన్నాథం కొంత వరకు డాక్టర్ గా సేవలందించాడు.నాగర్ కర్నూల్ ఎంపీగా 4 సార్లు గెలిచి పని చేశారు. 1996లో ఆయన తొలిసారిగా టీడీపీ తరపున నాగర్కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు.1999.2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం టికెట్పై విజయంసాధించారు.ఆతర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి ఎంపీగాగెలుపొందారు.2014లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఆఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కలేదు.ఈనేపథ్యంలో 2022,జూలై 1న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా అప్పటి సీఎం కేసీఆర్ ఆయనను నియమించారు.2023 నవంబర్ 17న బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.అయితే నాగర్కర్నూల్ టికెట్ దక్కకపోవడంతో బీఎస్పీ తీర్థంపుచ్చుకున్నారు.అనంతరం మరియు అయన ఆరోగ్యం బాగాలేనందున రాజకీయాలకు దూరంగా ఉన్నాడు.మరియు ఆరోగ్యం రోజురోజుకు క్షీణించడంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# ఆరంభ టౌన్షిప్ కాలనీవాసులకు అండగా ఉంటా: రాగం నాగేందర్ యాదవ్

**- మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా.. కార్పొరేటర్**



**శేరిలింగంపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆరంభ టౌన్షిప్ లో ఇటీవల జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ వారు కార్పొరేటర్ వార్డ్ కార్యాలయంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అసోసియేషన్ సభ్యులను ఉద్దేశించి నూతనంగా ప్రెసిడెంట్ గా ఎన్నికైన లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ గా సత్యనారాయణ, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఐక్యమత్యంతో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసు కురావాలని, అప్పుడే ఆరంభ టౌన్షిప్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటిక ప్పుడు జవాబుదారీగా పని చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు పారిశుధ్యం, తదితర డిమాండ్ లను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వారు సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం ఆరంభ టౌన్షిప్ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆరంభ టౌన్షిప్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్,జాయింట్ సెక్రటరీ సుధా, ట్రెజరర్ రాజేంద్ర ప్రసాద్, జాయింట్ ట్రెజరర్ రాజీవ్ కుమార్, కాంచన కృష్ణ, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**- యువత వివేక నంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి**

**- చేవెళ్లలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే**



**చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):**

యువత చేతుల్లోని రేపటి దేశ భవిష్యత్తు ఉందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం వివేక నంద 162వ జయంతి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేటి యువతతోనే రేపటి దేశ భవిష్యత్తు అని అన్నారు. యువత వివేకానంద మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో ముందుకు సాగాలన్నారు. దేశ సమగ్రతను కాపాడుతూ ఎల్లవేళలా దేశ సేవకు సిద్ధంగా ఉండాలని సూచించారు. చేవెళ్ల నియోజకవర్గ యువతీ యువకులకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మర్పల్లి కృష్ణారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కేసారం రమేష్ గౌడ్, పొట్ట దయాకర్, జనార్ధన్, పడాల రాములు, ఏఎంసీ డైరెక్టర్ నరేందర్, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి






**- దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయులు వివేకనందుడు**

**- ముఖ్య అతిథి అయ్యగారి గోపాల్ ఆచార్య**

**- చేవెళ్లలోని కెజిఆర్ గార్డెన్ లో ఘనంగా వివేకానంద జయంతి, కళాశాల వార్షికోత్సవం**

**చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):**

యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని అయ్యగారి గోపాల్ ఆచార్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్ లో స్వామి వివేకానంద జయంతి, వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల వార్షికోత్సవం ను కళాశాల ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి, డైరెక్టర్ సి. ఇంద్రాసేనా రెడ్డిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోపాల్ ఆచార్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్కిటెక్ట్ మహేష్ గౌడ్, ఎన్. ఆర్. ఐ వెంకట రమణ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథి అయ్యగారి గోపాల్ ఆచార్య మాట్లాడుతూ..... ప్రపంచ యువతపై అత్యంత ప్రభావాన్ని చూపిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అన్నారు.అందుకే ఆ మహానుభావుడి పుట్టిన రోజును ఏటా 'జాతీయ యువజన దినోత్సవం'గా నిర్వహించుకుంటున్నామన్నారు. వివేకానందుని ఆశయ సాధనకు పాటు పడాలని,వివేకానందుని స్ఫూర్తితో మెలగాలన్నారు. మన దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడన్నారు. నేటితరం యువతకు స్ఫూర్తి ప్రదాత, ఆదర్శప్రాయుడు స్వామి వివేకానందుడని తెలిపారు. యువత చెడుమార్గాన్ని వదిలి.. మంచి మార్గంలో నడవాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం కళాశాల పూర్వ విద్యార్థులు తెలంగాణా ప్రభుత్వం నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల్లో తమ ప్రతిభను కనబరిచి ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా వారిని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- గురుకుల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరించిన కాలె యాదయ్య**



**చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):**

గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పోస్టర్ ను స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ, బీసీ జనరల్ విద్యార్థులకు 5వ తరగతి నుండి9వ తరగతికి గురుకుల ఎంట్రన్స్ పరీక్ష గురించి ప్రభుత్వం నిర్వహించే కామన్ ప్రవేశపరీక్షకు అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గురుకులాలు పేద విద్యార్థులకు ఉత్తమ విద్య అందించే విద్యా నిలయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు

**- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**




**చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్లు అప్పలనాయుడు స్వరూప్ రెడ్డి నాగరాజు శ్రీనివాస్ వినోద్ సెథ్ బంగారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గో పూజలు చేసి భోగిమంటలు వేయడంతో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. చక్కెర పొంగలి చేసే పోటీలు ఎడ్ల బండ్ల రైడ్స్ విద్యార్థులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలతో అందరిని అల్లరించారు. పాఠశాలలో విద్యార్థులు పతంగులను ఎగురవేస్తూ సందడిగా గడిపారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలను అభినందించి బహుమతులు అందజేశారు. పాఠశాల డైరెక్టర్లు ఉపాధ్యాయులకు బోధనేతుల సిబ్బందికి కుటుంబ సభ్యులకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ...పండుగలు దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతికలనీ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ్ మోని, స్నేహలత, స్టాఫ్ సెక్రటరీ కూన బెహరా, కే సంగీత సిబ్బంది పాల్గొన్నారు

## హరీష్ గౌడ్ తల్లి దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి):**

అమీన్పూర్ కె.ఎస్.ఆర్ కాలనిలో నివాసం ఉంటున్న కాంగ్రెస్ పార్టీ కి చెందిన యువనేత హరీశ్ గౌడ్ మాతృమూర్తి అనసూయ గౌడ్ పది రోజుల క్రితం మెదక్ జిల్లా నర్సాపూర్ పారెస్ట్ రోడ్ రోడ్ ప్రమాదంలో మృతి చెందింది విదితమే ఎల్.ఐ.జి లోని బి.హెచ్.ఈ.ఎల్ ఇంజనీర్స్ అండ్ ఆఫీసర్స్ అసోషియేషన్ గ్రౌండ్స్ రామచంద్రపురంలో ఆదివారం జరిపిన దశదినఖర్మ కార్యక్రమం కు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ హాజరయ్యి ఆమె చిత్ర పటానికి పూలు చల్లి అంజలి ఘటించారు. అలాగే వారి తండ్రీ యం.యాదగౌడ్,సోదరులు సుధాకర్ గౌడ్ , సురేష్ గౌడ్ లకి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోర్నాల రవికుమార్ గౌడ్, కె.రాంబాబు,సురేష్ యాదవ్,కొండా అశోక్ గౌడ్, నవీన్ నేత,బాలు కిరణ్,రాజిరెడ్డి, పత్తి నాగరాజు, కుతాడి రాజు,మహిపాల్ రెడ్డి, శంకర్,సాయిగౌడ్, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా రామస్వామి యాదవ్

**శేరిలింగంపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి):**



మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారిం చుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగం పల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ,5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది .దీనిలో భాగంగా ఈరోజు మియాపూర్ పరిధిలో గల యమ్ ఏ నగర్ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ.. పరిశుభ్రత,ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది.పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవు తున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి.ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి.ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు వాణి,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యలమంచిలి ఈశ్వర,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పిఎసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి,జనవరి 12 (ప్రజాజ్యోతి):**



కొంగర కలాన్ లోని రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్ కాంప్లెక్స్) సమావేశం మందిరంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ పథకాల అమలు పై తదితర అంశాలపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ,రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్,మల్ రెడ్డి రంగారెడ్డి,రాంమోహన్ రెడ్డి,కాలే యాదయ్య, వీర్లపల్లి శంకర్,ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి పాల్గొన్న చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యం అని,ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని,ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందేలా అధికారులు కృషి చేయాలని,ఈ నెల 16 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు అధికారుల బృందాలు పర్యటించి అర్హులను గుర్తిస్తాయి అన్నారు.ఈ చక్కటి సదవకాశం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు అని,పేదవారికి భారం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల నిర్ణయాలు తీసుకుంటుంది. పేదవారి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుంది అని,ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో వారి ఇంటి ఫోటో తీసి యాప్ లో నమోదు చేస్తారు అని,ఈ చక్కటి అవకాశం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇంటికి మొదటి విడతగా లక్ష రూపాయలు ఇస్తారూ,ఎవరు ఇళ్లు వారే నిర్మించుకునే విధంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అని,ప్రజాపాలన లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తిస్తున్నారు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజాపాలన లో దరఖాస్తు చేయని వారు స్పెషల్ కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చు అని,ఒకవేళ దరఖాస్తు చేసిన వారి కుటుంబ సభ్యులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని.. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని.. ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది అని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు.

# వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**– మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**

**– బిజెపి ఆధ్వర్యంలో వివేకానందుని జయంతి వేడుకలు**

**చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):**



స్వామి వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం హాజరై స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. దేశ భవిష్యత్తులో యువత పాత్ర కీలకమన్నారు. స్వామి వివేకానంద ఆనాడే ఉక్కు నరాలు, ఇనుప కండరాలు, వజ్రసంకల్పం గల 100 మంది యువకులను ఇస్తే దేశ చరిత్రనే మారుస్తాం అని చెప్పారని, ఇలాంటి మాటలు ఎన్నో చెప్తూ మన దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసిన ఘనత స్వామి వివేకానంద అని గుర్తుచేశారు . భారతీయ ఆధ్యాత్మికతను పునరుజ్జీవింప చేయడం లో యువశక్తిని చైతన్య పరచడంలో వివేకానందుని కృషి అమూల్యం, అని ఆయన ప్రవచనాలు నిత్యం ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతున్నాయని అన్నారు. వివేకానందుని స్ఫూర్తి బాటలో నడుస్తూ ఈ దేశ ఔన్నత్యాన్ని గౌరవాన్ని కాపాడడం కోసం, యూవత శక్తిని జాగృతం చేస్తూ ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని అన్నారు. భారతీయతత్వం, మన సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలిగేలా, వివేకానంద స్ఫూర్తి మంత్రం ప్రపంచానికి కొత్త దారిని చూపేలా యూవత, విద్యార్థులు పని చేయాలని, దేశ సంస్కృతి సాంప్రదాయం కాపాడవలసిన బాధ్యత యువతపై ఎంతగానో ఉందన్నారు. అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్ రెడ్డి, చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి, మల్లారెడ్డి, డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ యాదవ్, ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్, నాయకులు గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, బొబ్బిలి కుమార్, చేగూరి ప్రవీణ్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, త్రినేత్ర, జయసింహారెడ్డి, పెద్దోళ్ల కృష్ణ, ఎదిరే రమేష్, సామ కృష్ణారెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, శ్రీతంరెడ్డి, అభిలాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి, జన నేత సీఎల్పీ నాయకుడు పీజేఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

**బాలానగర్, జనవరి 12 (ప్రజా జ్యోతి) :**

మాజీ సీఎల్పీ నాయకుడు మాజీ మంత్రి పి జనార్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాలానగర్ మెయిన్ రోడ్డులో కాంగ్రెస్ నేత పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్ ఆధ్వర్యంలో మరియు మూసాపేట్ ఎమ్మెస్ నారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని పీజేఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం విజయం కోసం నిలిచి పేదల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారన్నారు. జనార్ధన్ రెడ్డి స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం, సమాజాభివృద్ధి కోసం పాటు పడాలని సూచించారు. బాలానగర్ మరియు మూసాపేట లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే యాదయ్య, వెంకటేష్ బాబు

చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):

పత్రికలు ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా పనిచేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం అంతారం గ్రామంలో కాంగ్రెస్ యువ నాయకుడు కావలి వెంకటేష్ బాబుతో కలిసి ఎమ్మెల్యే ప్రజా జ్యోతి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజాలను నిర్భయంగా రాస్తూ తనదైన శైలితో ముందుకు వెళ్తున్న ప్రజా జ్యోతి దినపత్రిక కు శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి చేరవేయడంలో ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు అరాచకాలు ప్రజా సమస్యలను కళ్లకు కట్టినట్టు ప్రజా జ్యోతి దినపత్రిక వార్తలను ప్రచురిస్తుందన్నారు. అనతి



కాలంలోనే ప్రజల మన్ననలు పొందిందన్నారు. నూతన సంవత్సరంలో ప్రజా జ్యోతి దినపత్రిక కొత్త ఒరవడితో వార్తలు రాస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాపరెడ్డి, ఆగిరెడ్డి, సున్నపు వసంతం, కృష్ణారెడ్డి, పెంటయ్య గౌడ్, వీరేందర్ రెడ్డి, గణపురం తరుణ్, మధుసూదన్ రెడ్డి, సత్తయ్య, నరేందర్, పడాల రాములు, ప్రజా జ్యోతి రిపోర్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు

ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి

కొత్తపేట్ డివిజన్ మోహన్ నగర్ చౌరస్తాలో యువ నాయకుడు శివ నేత ఆధ్వర్యంలో చరిత్ర మరువని మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా.. జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ రంగా రెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగా రెడ్డి కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ సుప్రజ హాస్పిటల్ జనరల్ మేనేజర్ షిగా అజయ్ కుమార్ గౌడ్ కార్పొరేటర్స్ పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, భారత ఆధ్యాత్మిక విశిష్టతను విశ్వ వేదికపై చాటిచెప్పిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద గారని తెలియజేశారు. స్వామి వివేకానంద తన జీవితమంతా ముళ్ళబాటలో ప్రయాణించి మన అందరికీ పూల బాట వేశారని అన్నారు, రాబోయే వెయ్యి సంవత్సరాలు భారతదేశానికి మరియు యువతి యువకులకు దిశా నిర్దేశం చేసిన దిక్సూచి వివేకానంద అని కొని ఆడారు. స్వామి వివేకానంద గారిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్, నందికొండ గీతారెడ్డి జంగారెడ్డి, వజీర్ కుమార్ గౌడ్, అంబాల మల్లేష్, కొర్ల పల్లి స్వామి, సుందర్ నారాయణ, అశ్విన్ సింగ్ ఠాకూర్, కాట విజయ గౌడ్, సాయినాథ్ గౌడ్, ఉపేందర్ సింగ్ కొత్త తిరుమల్, తోట మహేందర్ యాదవ్, వెంకట్ రెడ్డి, రాకేష్ కుమార్, రాజేందర్,సంగ్రామ్, యాదయ్య, లావణ్య స్వర్ణలత సాయి, నరసింహ, మదు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

- ధన్యవాదాలు తెలియజేసిన టియుడబ్ల్యూజే నేతలు

కూకట్ పల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి) :

సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వివేకానందనగర్ కాలనీలోని బందారు ఆసుపత్రి యాజమాన్యం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరానికి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీజేపీకి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివేకానందనగర్ కాలనీ అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నిత్యం ఎంతో మానసిక ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల పాత్ర సమాజానికి అత్యంత అవసరం అన్నారు. అనంతరం ఆసుపత్రి నిర్వాహకులు, డాక్టర్ సుశృత్ కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరితపించే జర్నలిస్టుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఈకో, టుడిఇకో, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలతో పాటు గుండె సంబంధిత అన్ని పరీక్షలను నిర్వహించామన్నారు. ఈ గుండె వైద్య శిబిరంలో 60 మంది జర్నలిస్టులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. నిత్యం




మానసిక ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు ఎక్కువ శాతం బిపి, షుగర్ తో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. తప్పనిసరిగా సంవత్సరానికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. జర్నలిస్టులకు ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా వైద్య సహాయం చేయడానికి తమ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ నేటి యాంత్రిక యుగంలో జర్నలిస్టులు తప్పని సరిగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రి నిర్వాహకులకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ తరపున, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్టు నాయకులు మామిడాల రవీందర్ రెడ్డి, పరమేష్, దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, రాహుల్, నాగరాజు యాదవ్, మాణిక్యరెడ్డి, శేషారెడ్డి, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరీం, లక్ష్మణ్, హరి, భాస్కర్, చంద్ర, బంటు ప్రవీణ్, అంజిబాబు, నగేష్, కిషోర్, నరసింహ, స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల నాయకుడు పీజేఆర్

- పీజేఆర్ శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి
- శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి):

మాజీ సీఎల్పీ లీడర్ దివంగత పి.జనార్దన్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం నందు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రవి కుమార్ నాయి ఆధ్వర్యంలో పీజేఆర్ విగ్రహానికి ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ ,నియోజకవర్గ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .తెలంగాణ కోసం మరి ముఖ్యంగా అప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గం లో భాగమైన శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి వారు చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు, పీజేఆర్ గారితో తమకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు,నేను రాజకీయంగా ఎదగడానికి ముఖ్య నాయకులు పీజేఆర్ గారు ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నాయకులు రవి కుమార్ నాయి,కట్ల శేఖర్ రెడ్డి,మన్నెపల్లి సాంబశివరావు,సౌందర్య రాజన్, సుధాకర్, శ్రీను, ప్రభాకర్, యాదయ్య, ఇస్మాయిల్ఖాన్, హమీద్, రాజేందర్ ముదిరాజ్, జవీద్, సుదర్శన్, సదీక్, ప్రవీణ్, నర్సింహ, విష్ణు కుమార్, చిన్న, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్ ,జనరల్ సెక్రటరీ శివానంద్ రెడ్డి,చందనగర్ డివిజన్ అధ్యక్షులు మధు కుమార్,నందా కుమార్, పెంటయ్య, షేక్ వాలి, భిక్షపతి, హనీఫ్,సౌందర్య రాజన్, భారత్, మాణిక్యం,ఎన్.ఎస్.యు.ఐ చందనగర్ అధ్యక్షులు చంద్రమౌళి, మహిళలు పార్వతి,శాంత తదితరులు పాల్గొన్నారు..

# స్వామి వివేకానందుడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుస్తూ

- ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి
- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

కూకట్ పల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి) :

ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద జయంతి వేడుకలకు శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పిఎసి చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో మన భారతదేశంలో పాటు ప్రపంచ దేశాలు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మంచి మార్గంలో యువతకు నాటి నుంచి నేటి వరకు మంచి మార్గానికి ముందుకు నడుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, సంజీవరెడ్డి, చంద్రకాంత్, హిమగిరి రావు, హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సూర్యప్రకాష్ రావు, కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ శ్రీనివాసరావు, కిషోర్, ప్రసాద్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జీవితం యువతరానికి మార్గదర్శకం

**– పాపి రెడ్డి నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి) :**

నేటి యువతకు స్వామి వివేకానంద జీవితం మార్గదర్శకమని పాపి రెడ్డి నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద 162 వ జయంతి, స్వర్గీయ పి జనార్దన్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా పాపిరెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కాలనీ మధ్య పార్కులో గల వారి విగ్రహాలకు డివిజన్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని అన్నారు. అన్నా అంటే నేనున్నా అనే పేదల పెన్నిధి స్వర్గీయ పి జనార్దన్ రెడ్డి అని శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమములో ఏసీరెడ్డి భూపాల్ రెడ్డి, గంగుల రాజిరెడ్డి, మాయ రాజయ్య, పర్వతాలు యాదవ్, డాకూరి అక్కి రెడ్డి, మురళీ, గడ్డం సునీల్, మాయ బాల నరసయ్య, వీరన్న, వెంకట్ రెడ్డి, వీరేశం, చెన్నయ్య, అంజిరెడ్డి, రవి, వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## పరివేద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**శంకర్ పల్లిబీ జనవరి 12 (ప్రజా జ్యోతి )**

శంకర్ పల్లి మండలం, పర్వేద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2006-2007 పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం జరిగింది. అప్పటి విద్యార్థులుగా ఉన్న వారు ఒకరికి ఒకరు పలకరించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చదువుకునే రోజుల్లో పాఠశాలలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేసుకున్నారు. ఆనాడు తమకు చదువులు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పదవ తరగతిలో చదువుకున్న తమ విద్యార్థులు మంచి ప్రయోజకులు అయ్యారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కూడా ఇలాగే ఒకరినొకరు కలుసుకుంటూ ఆనందంగా జీవితాలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

# సనాతన ధర్మం గొప్పతనాన్ని చాటి చెప్పిన మహనీయుడు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

కొప్పుల నర్సింహ్మా రెడ్డి ,స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నేతృత్వంలో మాన్సూరాబాద్ సహార రోడ్డు మార్గంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్దకు ముఖ్య అతిథులుగా ప్రధాన వక్త, మల్లికార్జున్ రెడ్డి మరియు శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి కార్పొరేటర్ కలిసి పూల మాలలు వేసి ఆయనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే కేవలం యువత వల్లే సాధ్యమవుతుందని వివేకానంద దృఢంగా నమ్మేవారని అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని గడపాలని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. అవినీతికి, అరాచకాలకు, అక్రమాలకు, సాంఘిక దురాచారాలకు యువత వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.యువతకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మన భారతదేశ ఔనత్యాన్ని స్వామి వివేకానంద ప్రపంచ దేశాలకు తన ప్రసంగాలతో మంత్రముగ్ధులను చేసి మన సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు గొప్పతనాన్ని చాటిచెప్పిన మహానుభావుడని నేటి ప్రపంచానికి కూడా వారి సూక్తులు ఎంతో ఆదర్శమని కొనియాడారు. అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆకట్టుకొని స్వామి వివేకానంద నామస్మరణలతో నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు హరీష్ రెడ్డి,విష్ణువర్ధన్ రాజు,భరత్ భూషణ్, పశుపతి,రామ్ రెడ్డి,శ్రీరామ్



రెడ్డి,ముత్యం రెడ్డి, యంజాల జగన్, రఘు,నవీన్,సిద్దు మరయు మహిళా మణులు పద్మా రెడ్డి,.మాధవి, గీతారెడ్డి,అనిత రెడ్డి,కవిత రెడ్డి,.మాధవి, గీత రెడ్డి మరయు స్వామి వివేకానంద అభిమానులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరధిలోని 127డివిజన్

**– రంగారెడ్డి నగర్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కే కే ఎం ట్రస్ట్ చైర్మన్ – కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..**

**కుత్బుల్లాపూర్ జనవరి 12(ప్రజా జ్యోతి )**

ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... స్వామి వివేకానంద జీవితం ఈనాటి యువతరానికి మార్గదర్శకం అన్నారు... అలాగే వారి జయంతిని నేషనల్ యూత్ డే గా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.. అనంతరం స్వామి వివేకానంద జయంతిని పునస్కరించుకొని గృహ నివాసం లేని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు వల్లెపు వేణు, మోతే శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్, రమేష్ ముదిరాజ్, వేణు, రాకేష్, తోకల శ్రీను, జ్ఞానేశ్వర్ రెడ్డి, సుధాకర్, యాదిరెడ్డి, మల్లేష్, ప్రవీణ్, రఘు, నర్సింహా, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు



## సీఎం సహాయనిధి పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ బీమ్ భరత్

**– సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన భీమ్ భరత్**

**చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):**



సీఎం సహాయ నిధి పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా అని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ బీమ్ భరత్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న సీఎం రిలీఫ్ ఫండ్ శంకర్పల్లి చేవెళ్ల నవాబ్ పేట్ షాబాద్, మొయినాబాద్ మండలాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. ఐదు మండలాలకు సంబంధించి ఏడు లక్షల 2500 రూపాయల సీఎం సహాయక నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమ ఆరోగ్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా కల్పిస్తుంది అన్నారు. సీఎం సహాయ నిధి పేదలకు వరమని వైద్య పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఎంతోమంది ప్రాణాలకు అండగా సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యంకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మానయ్య, టీపీసీసీ కార్యదర్శి రామిరెడ్డి, షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు, చెన్నయ్య, సుభాష్ మల్లేష్, బందయ్య, మండల సీనియర్ నాయకులు నందు, భిక్షపతి, భద్రప్ప వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు సుభాష్ బుచ్చన్న తోల్కట సత్యనారాయణ, శ్రీనివాస్ మినవుద్దీన్ నర్సింలు చైర్మన్లు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ చంటి చిలుకూరు రాజు కుమార్, షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలతో నిరుపేదల సొంతింటి కలను తీర్చిన మహానుభావుడు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ జనవరి 12(ప్రజా జ్యోతి)**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నందు జరిగిన "డబల్ బెడ్ రూమ్ గృహ ప్రారంభోత్సవ" కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వారు మాట్లాడుతూ... ఇరుకిరుకు గదులు కాకుండా విశాలవంతమైన రెండు పడక గదులతో ఇళ్లను నిర్మించి నిరుపేదల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ దన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతుల కల్పనతో పాటు బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంబిపూర్ కృష్ణవేణి కృష్ణ , కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, శంభీపూర్ కృష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, ఆనంద్, శంకర్ నాయక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్ రావుల శేషగిరి జన్మదిన సందర్భంగా లైన్స్ క్లబ్ గాజులరామారం ఆధ్వర్యంలో టిఫిన్స్ పెట్టడం జరిగింది

**కుత్బుల్లాపూర్ జనవరి 12(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రావుల శేషగిరి హెచ్ ఏ ఎల్ కాలనీ పరిధిలో వంగవీటి రంగ సెంటర్లో బిజెపి నాయకులు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి జన్మదిన సందర్భంగా లైన్స్ క్లబ్ గాజులరామారం ఆధ్వర్యంలో టిఫిన్స్ పెట్టడం జరిగింది



# ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘంలో చేరిన పడకంటి

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 12**

ఎల్బీనగర్ నియోజకవర్గం మనుమయ సంఘం అధ్యక్షులుగా ఉన్న పడకంటి వెంకటాచారి తన పదవికి రాజీనామా చేసి ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘంలో చేరడం జరిగింది. ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘంలో తాను చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కమిటీ నియోజకవర్గ కమిటీ సభ్యులకు సమాచారం అందించడంతో అందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియోజకవర్గం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పడకంటిని నియమిస్తూ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో ఆయన చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.పోటీలో ఇతరులు లేకపోవడం తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించే సామర్థ్యం ఉండడం, ఎల్బీనగర్ డివిజన్ మనుమయ సంఘం అధ్యక్షుడిగా సేవలందించిన పడకంటి అనుభవం దృష్టిలో ఉంచుకొని ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు అందోజు శ్రీనివాస చారి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గ నూతన కమిటీ ఒక లక్ష్యంతో ముందుకు వెళుతుందని జాతికి మేలు చేసేందుకు ఏకపక్ష నిర్ణయాలకు తావు లేకుండా సమిష్టి నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళతామన్నారు. విశ్వబ్రాహ్మణ జాతికి సేవ చేయడానికి ముందుకు వచ్చిన పడకంటి వెంకటాచారికి సాధారంగా ఆహ్వానం పలుకుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి పెద్దకొలిమి బ్రహ్మచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగోజు రామాచారి, ఉపాధ్యక్షులు పగిడోజు వెంకటేశ్వర చారి, కోశాధికారి లింకోజు యాదగిరి చారి,గ్రేటర్ హైదరాబాద్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి పర్వతం శ్రీనివాస చారి, తెలంగాణ కార్మిక సంఘం అధ్యక్షులు నెల్లోజు సాల్వా చారి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యదర్శి ఆందోజు దయానందాచారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెలకుర్తి చంద్ర శేఖరా చారి, ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు అందోజు శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి కొండోజు వేణుగోపాల చారి, ప్రచార కార్యదర్శి దార్ల జంగా చారి, ఎల్బీనగర్ డివిజన్ మనుమయ సంఘం అధ్యక్షులు ఎర్రోజు మల్ల చారి, సొల్లేటి వెంకటాచారి, కొప్పోజు నాగాచారి, మంచోజు రామాచారి, మురుముళ్ల బ్రహ్మాచారి, మేడోజు రామరాజు చారి, చంద్రయ్య చారి, శ్రవణ్ కుమార్ చారి, భీష్మాచారి, భూషణ చారి, శివ నారాయణ చారి, కాశీ అశోక్ చారి, కరుణాకర్ చారి, గౌరవ సభ్యులు వంగర శ్రీనివాస చారి, కాశీ ముని చారి, కూరెళ్ల సాయికుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.



# నిజాలను నిర్భయంగా రాసే దినపత్రిక ప్రజా జ్యోతి

**– చేవెళ్లలో ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ**



**చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):**

నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందిన దినపత్రిక ప్రజా జ్యోతి అని పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో ప్రజా జ్యోతి దినపత్రిక పాత్రికేయుడు రమేష్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ ఆవిష్కరించారు. చేవెళ్లలో ప్రజా జ్యోతి దినపత్రిక అనతి కాలంలోనే ప్రజల ఆదరణ పొందిందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ముందుకు వెళుతుందన్నారు. పత్రికలు ప్రజా సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజా జ్యోతి దినపత్రికకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సున్నపు వసంతం, మధుసూదన్ గుప్తా, మల్లారెడ్డి, సత్తయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి క్రీడలతో వెల్లి విరుస్తున్న క్రీడా స్ఫూర్తి

**– మల్కీజ్‌గూడలో ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**

**యాచారం, జనవరి 12 (ప్రజాజ్యోతి):**



సంక్రాంతి క్రీడలతో గ్రామీణ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తి వెల్లివిరుస్తుందని ఎస్ఐ మధు అన్నారు. మల్కిజుగుడలో దాతల సహకారంతో ఎంపీఎల్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ ను ఎస్ఐ మధు ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు సంక్రాంతి క్రీడలు నిర్వహణ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలు నూతన ఉత్తేశాన్ని కలిగిస్తాయని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూనే క్రీడాకారులు తమ మెరుగైన క్రీడా నైపుణ్యాలతో రాణించాలన్నారు. గ్రామీణ క్రీడాకారులు ఇటువంటి క్రీడల వల్ల వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. క్రీడలతో యువతలో స్నేహభావం ఐక్యత వెల్లివిరుస్తాయని అన్నారు. నైపుణ్యం గల క్రీడాకారులకు ఉత్తమమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీర యాదమ్మ, మాజీ ఎంపీటీసీ బీరంగుల శారద శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, నాయకులు చీర శేఖర్, మాజీ ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి, నియోజకవర్గ లీగల్ సేల్ చైర్మన్ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**– ఎమెల్సీ శంభీపూర్ రాజు**

**కుత్బుల్లాపూర్ జనవరి 12(ప్రజా జ్యోతి )**

మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు మరియు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించాలన సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.. అదే విధంగా పలువురు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి



**చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ గ్రామ రెవిన్యూ “ద వెన్యూ కన్వెన్షన్ హాల్”లో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా స్థానిక చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కైకలూరు మాజీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ రావు, చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం, ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందంను కలిసిన చేవెళ్ల బిజెపి నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, గుండన్నగారి వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మామిడి మధుసూదన్ రెడ్డి తదితరులు ఈ వేడుకలలో పాల్గొన్నారు. పండుగలు దేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలనీ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు.

## సి2 ఛానల్, విజన్ ఆంధ్ర దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆవిష్కరించినఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జనవరి 12(ప్రజా జ్యోతి)**

పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సి2 ఛానల్ మరియు విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రికలను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి2 ఛానల్ - వాస్తవ తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ కట్టా దుర్గా రావు, విజన్ ఆంధ్ర దినపత్రిక రిపోర్టర్ కట్టా నాగబాబు, నాయకులు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.

**కుత్బుల్లాపూర్ జనవరి 12(ప్రజా జ్యోతి)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరధిలోని సుభాష్ చంద్ర బోస్ నగర్ ఎ. బి, రోడ మేస్త్రి నగర్. బి , శ్రీ రామ్ నగర్ ఎ, బేకర్ గడ్డ వాసులు సీసీ రోడ్ కొరకు మరియు ఇతర కాలనీలా అభివృద్ధి కొరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎండి లయక్, కాలనీ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల మక్కువను పెంపొందించుకోవాలి

**- రాష్ట్ర గెజిటెడ్ హెచెంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్**

**- మన ఊరు మనబడి ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడలు**

**యాచారం, జనవరి 12 (ప్రజాజ్యోతి):**

మనఊరు మనబడి ఆధ్వర్యం లో సంక్రాంతి సందర్భంగా చింతపట్ల లో క్రికెట్ పోటీలను రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, రాష్ట్ర వ్యాయామ విద్య ఉపాధ్యాయ ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్ ప్రారంభించారు. అనంతరం గిరిధర్ గౌడ్ మాట్లాడారు. గ్రామంలో క్రీడ పోటీలు నిర్వహించడం మంచి విషయమని, యువతను క్రీడల పట్ల, విద్య పట్ల ఆసక్తి కలిగి ఉండాలని చెడు అలవాట్లను దూరం చేయాలని అన్నారు. క్రీడలతో ఆరోగ్యం, సంతోషం కలుగుతుందని తెలిపారు. మన ఊరు మన బడి ఆధ్వర్యంలో ప్రతి సంక్రాంతికి చింతపట్లలో క్రీడ పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు, వాలీబాల్, టెన్నికొట్ అబ్బాయిలకు క్రికెట్, వాలీబాల్, కబడ్డి



నిర్వహిస్తామని నిర్వాహకులు మహ్మద్ సాబేర్, గిరి, మహేష్, శ్రీను, శివ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్, ఆంజయ్య, శంకరయ్య, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, అనురుద్ర రెడ్డి, చంద్రయ్య, నరసింహ, సుధాకర్ రెడ్డి, ఇబ్రాహీం, మహ్మద్ సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా చిలుకూరు సురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



**- బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**మొయినాబాద్ జనవరి 12 ( ప్రజా జ్యోతి)**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లికార్జున స్వామి కళ్యాణం ,ఎల్లమ్మ కళ్యాణం, శివసత్తులతో అగ్ని గుండాలు, బోనాలు సమర్పించుట. ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య , మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ...ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత లభిస్తుందని. ప్రతి సంవత్సరం చిలుకూరు మల్లికార్జున స్వామి బోనాలు ఘనంగా నిర్వహిస్తారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు రంగారెడ్డి జిల్లా



మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామ సమీపంలో గల భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం గంగ తిప్పతో ప్రారంభమైన సురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లికార్జున స్వామి కళ్యాణం ,ఎల్లమ్మ కళ్యాణం, శివసత్తులతో అగ్ని గుండాలు, బోనాలు సమర్పించుట. ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అన్న వితరణ దాత,చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి, ప్రియ శిష్యుడు పవన్ కుమార్ , దేవాలయ కమిటీ అధ్యక్షుడు సంగేరి మల్లేష్ , ఉపాధ్యక్షుడు సుభాష్ గౌడ్ , ఆలయ కమిటీ కార్యదర్శి గుణాల గోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆంద్రూ, మండల కురుమ సంఘం అధ్యక్షుడు దర్గా నరేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గజిటెడ్ హెచ్ఎంల సంఘం ప్రధాన కార్యదర్శిగా గిరిధర్ గౌడ్

**- పిడి ఉపాధ్యాయుల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా సాబేర్**

**- ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గ్రామస్తులు సన్మానం**

**యాచారం, జనవరి 12 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శిగా గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు సిద్ధగోని గిరిధర్ గౌడ్ ఎన్నిక కావడంతో పాటు పిడి ఉపాధ్యాయుల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సాబేర్ ను చింతపట్లలో ఉద్యోగ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గ్రామస్తులు సన్మానించారు. గిరిధర్ గౌడ్ మాట్లాడారు. ఉన్న ఊరు కన్న తల్లి లాంటిదని గ్రామాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. పిడి మహమ్మద్ సాబేర్ మాట్లాడారు. ఉన్న ఊరికి, పాఠశాల అభివృద్ధికి సేవ చేయడం తన పూర్వజన్మ సుకృతమని



గ్రామాభివృద్ధికి పాఠశాల తనవంతు కృషి చేస్తానని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, శెట్టిమౌని సత్యం, కుంటేరి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత లిక్కి అనురుద్రారెడ్డి, మాజీ సర్పంచ్ పెండ్యాల చంద్రయ్య, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్ దాడుల్ని ప్రోత్సహిస్తే తీవ్ర పరిణామాలు

**- మండల బిఆర్ఎస్ నాయకులు చిన్నోళ్ల యాదయ్య**

**యాచారం, జనవరి 12 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ దాడుల్ని ప్రోత్సహిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని మండల బిఆర్ఎస్ నాయకులు చిన్నోళ్ల యాదయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడికి నిరసనగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ధర్నా రాస్తారోకోలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకోలకు పూనుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు యాదయ్య తోపాటు బొల్లంపల్లి వెంకటేష్, ఖాజా మొహమ్మద్ ఇతరుల్ని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసే పోలీస్ స్టేషన్ కు తరలించారు. దాడులు హేయమైన చర్య అని దాడుల్ని



తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరసన తెలిపే స్వేచ్ఛ లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు హుందాతనాన్ని కలిగి ఉండాలని దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద





**- ఘట్ కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**

**ఘట్కేసర్, జనవరి 12 (ప్రజా జ్యోతి) :**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి, 41వ జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ దేశ యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపడంతో పాటు తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారనీ, పరమాత్మ విశ్వాసాన్ని శక్తి శరాలుగా ఎంచి మానవ జాతి మనుగడకు దిశానిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఘట్కేసర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు విపర్ల హనుమాన్, కౌన్సిలర్లు బొక్కసంగీత ప్రభాకర్ రెడ్డి, బర్ల శశికల దేవేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు సోమసాని రమేష్, బొక్క జంగా రెడ్డి, వెంకట రమణ, ఉపాధ్యక్షులు నాగరాజు ముదిరాజ్, యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి, ఈడబ్ల్యూఎస్ కాలనీ అధ్యక్షులు కేశవపట్నం ఆంజనేయులు, శశిధరన్, రవి, వెంకటేష్, రామ్ తీర్థ, దంతల అనిల్, సారా శ్రీనివాస్ గౌడ్, మెదబోయిన నరేష్ ముదిరాజ్, అమర్, శ్రీధర్, ప్రభాకర్ రెడ్డి, రాజేష్, ప్రవీణ్, సూర్య దేవ్, మల్లేష్ యాదవ్,ఉదయ్, సురేష్, ఉదయ్, గోపాల్, సత్తి రెడ్డి, సాయి చరణ్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట సంక్రాంతి

**- కేబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు**

**- పీఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య**

**జగదేవపూర్: జనవరి 12 (ప్రజాజ్యోతి)**

సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ సంక్రాంతి అని కెబి ఫౌండేషన్ చైర్మన్, పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం కెబి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిగుల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు ముగ్గుల పోటీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ప్రతిబింబేలా గంగిరెద్దుల ముగ్గులు, హరిదాసుల కథలు, చెరుకు గడలు, పాలపొంగులు, గాలిపటాలతో కూడిన అందమైన ముగ్గులు వేశారు. ప్రథమ స్థానంలో కల్పన, ద్వితీయ స్థానంలో మానస, తృతీయ స్థానంలో సుహాసిని ప్రతిభ చాటారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవ పండుగ సంక్రాంతి పండుగ అని వివరించారు. చేతికందిన పంటలు ఇంటికి చేరిన వేళ ..సిరి సంపాదాలతో కళ కళలాడే పండుగే మకర సంక్రాంతి అన్నారు. పిల్లల గాలిపటాలు, మహిళల రంగువల్లులు, పశువుల పండగను ఘనంగా



నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే యువకులకు సోమవారం క్రికెట్ టోర్నమెంట్, మంగళవారం కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, ఉపాధ్యాయులు శంకర్, రమాదేవి, నాయకులు మల్లేశం, కిష్టయ్య, కరుణాకర్ రెడ్డి, ఆంజనేయులు, జర్నలిస్టులు పరశు రామ్, నరేష్ యూత్ సభ్యులు అశోక్ ప్రకాష్ స్వామి క్రిష్ణ రెడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ,మల్లన్న జాతర ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం పరిధిలోని హస్తే పూర్ గ్రామంలో మైసమ్మ జాతర, ఈర్ల పల్లిలో మల్లన్న జాతర ఉత్సవాలలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈర్ల పల్లి గ్రామం మాజీ సర్పంచ్ రాజశేఖర్, హస్తే పూర్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజైవైయం ప్రధాన కార్యదర్శి పదవికి శంషాబాద్ సాయి రామ్ రెడ్డి రాజీనామా

**మేడిపల్లి (ప్రజాజ్యోతి) :**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి పదవికి శంషాబాద్ సాయి రామ్ రెడ్డి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా సాయి రామ్ రెడ్డి మాట్లాడు తూ మానవ సేవా దృక్పథంతో పాటు పార్టీ సిద్ధాం తాలను ముందుకు తీసుకెళ్లడంలో భాగస్వామ్యం కావడం నాకు ఎంతో గౌరవంగా అనిపించింది. బీజేవైఎం యువ మోర్చా ద్వారా సమాజానికి సేవచేసే అద్భుతమైన అవకాశాన్ని నాకు కల్పించినందుకు నేను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాను. ప్రస్తుత పరిస్థితుల కారణంగా, నేను బీజేవైఎం పదవి నుంచి రాజీనామా చేయవలసి వస్తున్నది. ఇది వ్యక్తిగత నిర్ణయం మాత్రమేనని, పార్టీ పట్ల తన గౌరవం, మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు.

# రావులపల్లి లో వివేకానంద జయంతి వేడుకలు



**చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా రావులపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ పిఏసిఎస్ డైరెక్టర్ నరేందర్ వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి యువత వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.